తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

సంపుటి :03, సంచిక :31 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శనివారం జులై 26, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

# జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్..!

## ఏపీ, తెలంగాణ డీలిమిటేషన్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

**రెండు తెలుగు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌పై పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేత**

**ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని 2022లో పిటిషన్ దాఖలు**

**ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం విచారణ**

**జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా ఉందని వ్యాఖ్య**





Justice Surya Kant    Justice N Kotiswar Singh

**న్యూఢిల్లీ,జూలై 25(తెలుగు - వెలుగు):** ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజనపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీనిని ఆమోదించ లేమని, దీనివల్ల ఇతరరాష్ట్రాల్లో సమస్యలు వస్తాయని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. 2026లో మొదటి జనగణన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది. ఇలాంటి వ్యాజ్యాన్ని అనుమతించడం వల్ల ఇతర రాష్ట్రాల్లో కూడా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలన్న వ్యాజ్యాలు వరదల్లా వస్తాయని, గేట్లు తెరిచినట్లు అవుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. తెలంగాణ, ఆంధప్రదేశ్ లలో అసెంబ్లీ సీట్లు- పెంచేందుకు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ నిర్వహించేలా కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించాలని దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు శుక్రవారంనాడు తిరస్కరించింది. మిగతాది 2లో...

# కర్నూలు జిల్లాలో డ్రోన్ నుంచి క్షిపణి పరీక్ష..

◆ట్వీట్ చేసిన రాజ్‌నాథ్ సింగ్

◆కర్నూలులోని ఎన్ఓపీఆర్‌లో ప్రతిష్ఠాత్మక పరీక్ష

◆డీఆర్డీవో, క్షిపణి అభివృద్ధి భాగస్వాములను అభినందించిన రాజ్‌నాథ్ సింగ్

◆'ఎక్స్' వేదికగా ఫొటోను పంచుకున్న కేంద్ర మంత్రి



**కర్నూలు, జూలై 25(తెలుగు - వెలుగు):** డ్రోన్ నుండి క్షిపణి ప్రయోగాన్ని విజయవంతంగా పరీక్షించినట్లు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఈ పరీక్ష ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో గల నేషనల్ ఓపెన్ ఏరియా రేంజి (ఎన్ఓఏఆర్)లో జరిగింది. ఈ ప్రయోగానికి సంబంధించిన ఫొటోను ఆయన 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. డీఆర్డీఓ, ఈ క్షిపణి అభివృద్ధి మరియు తయారీలో భాగస్వాములైన ఎంఎస్ఎంఈలు, స్టార్టప్స్‌లను రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు మిగతాది 2లో...

# మూడేళ్లలో రూ.295 కోట్ల ఖర్చు

**మోదీ విదేశీ పర్యటనలు..**

**ఒక్క ఫ్రాన్స్ పర్యటనకే రూ.25 కోట్లు**

**ఇటీవలి ఐదు దేశాల పర్యటనకు రూ.67 కోట్లు**

**రాజ్యసభలో విదేశాంగ శాఖ వెల్లడి**


2లో

# అక్రమ మైనింగ్ కేసులో శ్రీలక్ష్మికి చుక్కెదురు

**రివిజన్ పిటిషన్‌ను కొట్టేసిన తెలంగాణ హైకోర్టు**




**హైదరాబాద్,జూలై 25(తెలుగు - వెలుగు):** ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనను నిర్దోషిగా ప్రకటించాలంటూ ఆమె ఉన్నత న్యాయస్థానంలో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం ఆమె పిటిషన్‌ను కొట్టివేసింది. ఓఎంసీ కేసులో శ్రీలక్ష్మిని న్యాయస్థానం ఇప్పటికే నిందితురాలిగా తేల్చింది. మిగతాది 2లో...

# 'బంగారు కుటుంబాల'ను దత్తత తీసుకుంటా

**చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం..**

**పేదరికంపై చేస్తున్న పోరులో తన కుటుంబ సభ్యులు భాగస్వాములు అవుతారన్న చంద్రబాబు**

**ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలన్న ముఖ్యమంత్రి**




**అమరావతి,జూలై 25(తెలుగు - వెలుగు):** ఆంధ్రప్రదేశ్‌లో పేదరిక నిర్మూలనలో భాగంగా తాను కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. పేదరికంపై చేస్తున్న పోరులో తనతో పాటు తన కుటుంబ సభ్యులు భాగస్వాములు అవుతారని ఆయన తెలిపారు. సచివాలయంలో జీరో పావర్టీ - పీ4పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోందని ఆయన అన్నారు. పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. పీ4లో కార్పొరేట్ సంస్థలు కలిసి వచ్చేలా చూడటంతో పాటు సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదే అని ఆయన అన్నారు.

మిగతాది 2లో...

# ఐదోరోజూ సాగని పార్లమెంట్

**ఉభయ సభల్లో విపక్షాల నిరసన**

**సోమవారానికి వాయిదా పడ్డ ఉభయసభలు**


2లో

# మొదటి దశ మూడేళ్లలో పూర్తి

**విజయవాడ, విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టులపై మంత్రి నారాయణ కీలక ప్రకటన**

**మొదటి దశ పనులను మూడేళ్లలో పూర్తి చేస్తామని వెల్లడి**

**విజయవాడ మెట్రోకు రెండు రోజుల్లో టెండర్లు పిలుస్తామన్న మంత్రి**

**ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్, సిస్టా, టిప్సా కన్సల్టెన్సీలతో అవగాహన ఒప్పందం**

**విజయవాడ 25(తెలుగు - వెలుగు)::**

విశాఖపట్నం, విజయవాడ మెట్రో మొదటి దశ పనులను మూడేళ్లలో పూర్తి చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఈ రెండు ముఖ్య నగరాల మెట్రో ప్రాజెక్టులకు నిధుల కేటాయింపునకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మిగతాది 2లో...



# బిసి రిజర్వేషన్లు తప్పుల తడక

**కేవలం ముస్లింలకు మాత్రమే లబ్ది**

**ఎంఐఎంకు లబ్ది చేకూరేలా రిజర్వేషన్లు**

**బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిది**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



**హైదరాబాద్,25(తెలుగు - వెలుగు):** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రిజర్వేషన్లతో నిజమైన బిసిలు నష్టపోతారని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. బిసిలకు రిజర్వేషన్ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తున్నారని అన్నారు. నాంపల్లిలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..10 శాతం ఈబిసి రిజర్వేషన్లను ముస్లింలు కూడా పొందుతున్నారని తెలియజేశారు మిగతాది 2లో...

# తెలంగాణ కేబినెట్ భేటీ వాయిదా

**28న జరపాలని సిఎం నిర్ణయం**


2లో

శనివారం,
26 జులై 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# ‘బంగారు కుటుంబాల’ను దత్తత తీసుకుంటా

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికి చెందిన ఎన్‌ఆర్‌ఐలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోగా, 57,503 మంది మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. లక్ష్యం నెరవేరడానికి మరో రెండు లక్షల మంది మార్గదర్శులు అవసరమని తెలిపారు. పల్నాడు జిల్లా నుంచి అత్యధికంగా బంగారు కుటుంబాల దత్తత జరిగిందని, విశాఖపట్నం చివరలో ఉందని అధికారులు వివరించారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు ఆటోమేటెడ్ సందేశం రూపంలో సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# అక్రమ మైనింగ్ కేసులో శ్రీలక్ష్మికి చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

కోర్టు తీర్పుతో ఆమె పాత్రపై సీబీఐ విచారణ జరపనుంది. ఓబుళాపురం మైనింగ్ కేసులో వై.శ్రీలక్ష్మి దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్‌ను 2022 అక్టోబరులో సీబీఐ కోర్టు కొట్టేసింది. దీన్ని సవాలు చేస్తూ ఆమె తెలంగాణ హైకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలుచేశారు. ఉమ్మడి ఎపిలో 2006లో శ్రీలక్ష్మి పరిశ్రమల శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తరువాతే ఓఎంసీ మైనింగ్ లీజ్ వ్యవహారం ముందుకు సాగిందని సీబీఐ తరఫు న్యాయవాది హైకోర్టులో వాదించారు. ఓఎంసీ లీజులు కట్టబెట్టడానికి అమె అన్ని రకాలుగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీబీఐ తెలిపింది. ఈ కేసులో ఆరో నిందితురాలైన శ్రీలక్ష్మి.. వాస్తవాలను తొక్కిపెట్టి మరోసారి ఇక్కడ పిటిషన్ దాఖలు చేశారంటూ తెలంగాణ హైకోర్టుకు సీబీఐ నివేదించింది. గతంలో దీనిపై విచారించిన ఉన్నత న్యాయస్థానం.. శ్రీలక్ష్మి పిటిషన్‌ను అనుమతించింది. ఆమెను కేసు నుంచి తప్పిస్తూ తీర్పు వెలువరించింది. దీంతో సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. సీబీఐ వాదన వినకుండా ఉత్తర్వులు జారీచేయడం సరికాదని అభిప్రాయపడింది. ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకుని తాజాగా విచారణ చేపట్టాలంటూ ఈ పిటిషన్‌ను తిరిగి హైకోర్టుకు పంపింది. దీన్ని మూడు నెలల్లో తేల్చాలని ఆదేశించింది. గతంలో ఇదే కేసులో ఆమె పిటిషన్లను ఈ హైకోర్టు కొట్టేసిందని తెలిపింది. ఈ విషయాన్ని ప్రస్తుత రివిజన్ పిటిషన్‌లో ప్రస్తావించకుండా మరోసారి పిటిషన్ దాఖలు చేశారంది. ఓఎంసీకి లీజుల మంజూరులో అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు- స్పష్టమైన ఆధారాలున్నాయని, కింది కోర్టులో విచారణను ఎదుర్కోవాల్సిందేనని తెలిపింది. సీబీఐ వాదనలను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు శ్రీలక్ష్మి పిటిషన్‌ను తోసిపుచ్చింది.

# కర్నూలు జిల్లాలో డ్రోన్ నుంచి క్షిపణి పరీక్ష..

(మొదటి పేజీ తరువాయి)

సంక్లిష్టమైన సాంకేతికతను అర్థం చేసుకోవడంతో పాటు ఉత్పత్తి చేయగల సామర్థ్యం భారతదేశానికి ఉందని ఈ పరీక్ష నిరూపించిందని ఆయన పేర్కొన్నారు.దేశీయంగా అభివృద్ధి చేసిన ఈ క్షిపణిని యూఏవీ లాంచ్‌డ్ ప్రెసిషన్ గైడెడ్ మిసైల్ (యూఎల్‌పీజీఎం)-వీ3గా వ్యవహరిస్తున్నారు. అయితే, దీని సాంకేతిక వివరాలను వెల్లడించలేదు. గతంలో డీఆర్డీవో పత్రాలు, బహిరంగ సమాచారం ప్రకారం గతంలో పరీక్షించిన యూఎల్‌పీజీఎం-వీ2 వేదికపైనే దీనిని అభివృద్ధి చేశారు.కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పాలకొలను సమీపంలోని డీఆర్డీవోకు చెందిన ఎన్‌ఓఏఆర్ పరీక్ష కేంద్రాన్ని దీని కోసం ఎంచుకున్నారు. గతంలో కూడా ఇక్కడ డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్స్ వ్యవస్థను పరీక్షించేందుకు ఇదే వేదికను ఉపయోగించారు. ఈ ఆయుధం ఫిక్స్‌డ్‌వింగ్ మానవరహిత విమానాలను కూల్చివేయడానికి ఉపయోగిస్తారు.

# మూడేళ్లలో రూ.295 కోట్ల ఖర్చు

**మోదీ విదేశీ పర్యటనలు..**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలకు సంబంధించి గత మూడేళ్లలో రూ.295 కోట్లు ఖర్చుయిందని కేంద్ర విదేశాంగ శాఖ తెలిపింది. ఈ మేరకు గురువారం రాజ్యసభలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఒబ్రెయిన్ అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ రాతపూర్వక సమాధానం ఇచ్చారు. ఇందులో మోదీ పర్యటనలకు సంబంధించి ఏ దేశానికి వెళ్లినపుడు ఎంత ఖర్చుయిందనే వివరాలను ఆయన వెల్లడించారు.2021 నుంచి 2024 మధ్య కాలంలో ప్రధాని మోదీ విదేశీ పర్యటనల కోసం ప్రభుత్వ ఖజానా నుంచి దాదాపు రూ.295 కోట్లు వెచ్చించినట్లు మంత్రి తెలిపారు. ఇందులో ఒక్క ఫ్రాన్స్ పర్యటన (2025) కే రూ.25 కోట్లు ఖర్చుయిందని వివరించారు. 2023 జూన్ లో మోదీ అమెరికా పర్యటనకు రూ.22 కోట్లు ఖర్చుయిందన్నారు. ఇటీవల మోదీ ఐదు దేశాలలో పర్యటించగా దీనికోసం రూ.67 కోట్లు ఖర్చుయిందని తెలిపారు. ఈ ఏడాదిలో మోదీ మారిషస్, సైప్రస్, కెనడా, క్రొయేషియా, ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాలలో పర్యటించారు. అయితే, ఈ దేశాలకు సంబంధించిన ఖర్చులను మాత్రం మంత్రి వెల్లడించలేదు.

# మొదటి దశ మూడేళ్లలో పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

దీంతో ఇందుకు సంబంధించిన ప్రక్రియ వేగవంతమైంది. మెట్రో ప్రాజెక్టు, పర్యవేక్షణ, సాంకేతిక సహకారంపై కన్సల్టెన్సీలతో శుక్రవారం అవగాహన ఒప్పందం కుదిరింది.మంత్రి సమక్షంలో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్, సిస్ట్రా, టిప్సా కన్సల్టెన్సీల ప్రతినిధులు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ, విశాఖ మెట్రో ఫేజ్ 1లో భాగంగా 46.23 కిలోమీటర్ల పనులకు టెండర్లు పిలిచినట్లు చెప్పారు. ఫేజ్-2లో మరో 30 కిలోమీటర్లు ఉంటుందని తెలిపారు. విజయవాడ మెట్రో రైలుకు మరో రెండు రోజుల్లో టెండర్లు పిలుస్తామని వెల్లడించారు.

# తెలంగాణ కేబినేట్ భేటీ వాయిదా

**- 28న జరపాలని సిఎం నిర్ణయం**

**హైదరాబాద్,జూలై 25(తెలుగు - వెలుగు):** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 25వ తేదీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ భేటీ వాయిదా పడింది. ఐదుగురు మంత్రులు ఢిల్లీలో ఉండటంతో తాత్కాలికంగా నిలిపివేశారు. తాజా నిర్ణయం ప్రకారం, మంత్రివర్గ సమావేశాన్ని ఈ నెల 28వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించాలని నిర్ణయించినట్లు- తెలుస్తోంది.మంత్రులు.. పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి.. ఢిల్లీలో జరుగుతున్న ఏఐసీసీ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లినట్లు- సమాచారం. ఈ సమావేశానికి సంబంధించి వారు కాంగ్రెస్ హైకమాండ్ సూచన మేరకు ఢిల్లీకి వెళ్లారు. ఇతర ఇద్దరు కీలక మంత్రులు.. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు. దీంతో శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించాల్సిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం వాయిదా పడింది. దుగురు మంత్రులు దిల్లీలోనే ఉండటంతో క్యాబినెట్ సమావేశం వాయిదా వేయాలని సీఎం నిర్ణయించారు. ఈనెల 28న మధ్యాహ్నం 2 గంటలకు క్యాబినెట్ భేటీ- నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# ఐదోరోజూ సాగని పార్లమెంట్

**ఉభయ సభల్లో విపక్షాల నిరసన**

**సోమవారానికి వాయిదా పడ్డ ఉభయసభలు**

**న్యూఢిల్లీ,జూలై 25(తెలుగు - వెలుగు):** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా ఐదవరోజు శుక్రవారం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండానే వాయిదా పడ్డాయి. దీంతో సభ సోమవారానికి వాయిదా పడ్డాయి. బీహార్ ప్రత్యేక ఓటర్ల జాబితా ఎస్ఐఆర్ పై ప్రతిపక్షాలు నిరసన చేపడుతుంటే..చర్చ జరిపేందుకు అనుమతిని ఇవ్వకుండా ప్రభుత్వం మొండిపట్టు పడుతోంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నలుగురు కన్నా ఎక్కువ సభ్యులు ఉన్న పార్టీల లోక్‌సభ ఫ్లోర్ లీడర్లతో సమావేశాలు నిర్వహించారు. సమావేశం తర్వాత, ఏకాభిప్రాయం కుదిరిందని అన్నారు. లోక్‌సభ ఆపరేషన్ సిందూర్ గురించి సోమవారం చర్చ జరపనున్నట్లు తెలిపారు. సభ ప్రారంభమైన వెంటనే, ప్రతిపక్ష సభ్యులు బీహార్‌లో ఎస్ఐఆర్ సవరణ అంశాన్ని లేవనెత్తడానికి యత్నించారు. వారిలో చాలా మంది నినాదాలు చేపట్టారు. స్పీకర్ ఓంబిర్లా సభ్యులకు ప్రశ్నోత్తరాల సమయాన్ని కొనసాగించేందుకు అనుమతించమని చెప్పారు. ప్రతిపక్షాలు సభలో నినాదాలు చేపట్టడంతో పాటు- ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో సభను మధ్యాహ్నం 2.00 గంటల వరకు వాయిదా వేశారు. ముందుగా సభ ప్రారంభమైన వెంటనే తమిళనాడు నుండి కొత్తగా ఎన్ని-కై-న కమల్‌హాసన్, రాజాతి, ఎస్.ఆర్.శివలింగం, పి.విల్సన్‌లు ప్రమాణస్వీకారం చేశారు. బీహార్ ఎస్ఐఆర్ సహా వివిధ అంశాలపై చర్చను డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా నోటీ-సులను డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ రారు తిరస్కరించారు. ఇతర రాష్ట్రాల్లో బెంగాలీ వలసకార్మికులపై వివక్ష, భారత్ -యుకెల మధ్య టిఎస్ఎ ఒప్పందం వంటి వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ రూల్ 267 కింద 28 నోటీ-సులిచ్చారు. మధ్యాహ్నం 12గంటల వరకు సభ వాయిదా పడింది. వాయిదా అనంతరం కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడటానికి యత్నించారు. కానీ ప్రతిపక్ష ఎంపిల నిరసనల మధ్య రాజ్యసభ సోమవారానికి వాయిదా పడింది.

# జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్..!

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్ తో పోలిస్తే, రాష్ట్రాలలో డీలిమిటేషన్ కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉన్నాయనే వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను అమలు చేసేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ప్రొఫెసర్ కె. పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు ఈ తీర్పు ప్రకటించింది. ఈ సందర్భంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పాలన విషయంలో గల తేడాను కూడా ధర్మాసనం ప్రస్తావించింది.జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం జమ్మూ కశ్మీర్ ను కేంద్రపాలిత ప్రాంతంగా తిరిగి ఏర్పాటు- చేయడం వల్ల రాజ్యాంగంలోని 7వ భాగంలోని 3వ అధ్యాయంలోని నిబంధనలు వర్తించబోవని జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలో మాత్రమే డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలను మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమన్న వాదనను కూడా కోర్టు తిరస్కరించింది. రాజ్యాంగం ఆర్టికల్ 170(3) ప్రకారం డీలిమిటేషన్ కోసం వచ్చిన పిటిషన్ ను స్వీకరించడానికి వీలు లేదని కోర్టు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం లోని సెక్షన్ 25 డీలిమిటేషన్ కు సంబంధించిన రాజ్యాంగం ఆర్టికల్ 170కి లోబడి ఉందని, దీని ప్రకారం 2026 లో చేపట్టనున్న జనాభా లెక్కల షెడ్యూల్ గణాంకాలను ప్రచురించిన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.అంతకు ముందు విచారణ సందర్భంగా పిటిషనర్ తరుపు న్యాయవాది తన వాదనలను వినిపిస్తూ, ఏపీ, తెలంగాణాలను మినహాయించి, కొత్తగా ఏర్పడిన జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలోనే అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాల డీలిమిటేషన్ చేపట్టడం అసమంజసం, రాజ్యంగ విరుద్ధమని పేర్కొన్నారు.జమ్మూ కశ్మీర్ కోసం చేపట్టిన డీలిమిటేషన్ ప్రక్రియను ప్రస్తావిస్తూ, ఆంధప్రదేశ్ పునరవ్యవస్థీకరణ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత నియమింపబడిన ఏకై-క కమిషన్ ఈ డీలిమిటేషన్ కమిషన్ అని పిటిషనర్ తరుపు న్యాయవాది వాదించారు. ఈ సందర్భంలో సుప్రీంకోర్టు జస్టిస్ జోక్యం చేసుకుంటూ, కేంద్రం ఎప్పుడు డీలిమిటేషన్ చట్టం చేసినా అది అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా వర్తింపజేయాలన్నది మీ ఉద్దేశ్యమా అని న్యాయవాదిని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తరుపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ కె.ఎం. నటరాజ్ తన వాదనలో ఆంధప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను ఎత్తిచూపారు. ఈ రాష్ట్రాలు డీలిమిటేషన్ ప్రక్రియకోసం 2026 జనాభా లెక్కలవరకూ వేచి ఉండవలసిందేనని పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది పెద్దఎత్తున చేపట్టవలసిన కసరత్తు అనీ, రాత్రికి రాత్రే దీనిని చేపట్టలేమని నాగరాజ్ వాదించారు. 2022లో ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్‌సింగ్ ధర్మాసనం తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. జమ్ముకశ్మీర్‌లో పునర్విభజన చేసే సమయంలో ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారని పేర్కొన్నారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ..170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలో సెక్షన్ 26కి పరిమితి ఉందని తెలిపింది. కేంద్ర పాలిత ప్రాంతాలతో పోల్చినప్పుడు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. జమ్మూకశ్మీర్‌పై ప్రత్యేక దృష్టి సారించారన్న పిటిషనర్ వాదనను న్యాయస్థానం తిరస్కరించింది. జమ్మూకశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణను మినహాయించడం.. ఏకపక్షం, వివక్ష కాదని స్పష్టం చెప్తూ పురుషోత్తం రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేసింది.

--------------

# ఉచిత బస్సులో ఇన్ని కొర్రీలా

**- ఎక్స్ వేదికగా షర్మిల విమర్శలు**

**విజయవాడ,జూలై 25(తెలుగు - వెలుగు):** ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం నిబంధనలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకని అంటూ ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అన్నారు. ఆగస్ట్ 15న మహిళలకు ఉచిత బస్సు అంటున్నారు. ఉచిత బస్సు పథకం జిల్లాల వరకే పరిమితం చేస్తారట. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు?. రాష్ట్రం మొత్తం ఉచిత ప్రయాణం కల్పిస్తే మీకు జరిగే నష్టం ఏంటి?. రాష్ట్రంలో రోజుకు 16 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారని ఆర్టీసీ చెప్తుంది. ఒక జిల్లా నుంచి మరో జిల్లాకి వెళ్లడానికి ఉచితం ఎందుకు ఇవ్వరు?. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మాదిరిగా రాష్ట్రం మొత్తం ఉచితంగా ప్రయాణం కల్పించండని ఆమె సూచించారు.

# బిసి రిజర్వేషన్లు తప్పల తడక


(మొదటి పేజీ తరువాయి)

42 శాతం రిజర్వేషన్లతో బిసిలకు న్యాయం జరగదని చెప్పారు. బిసి రిజర్వేషన్ వల్ల ఎంఐఎం పార్టీకే లబ్ది చేకూరుతుందని అన్నారు. బిసిని ముఖ్యమంత్రి చేసిన చరిత్ర కాంగ్రెస్ కు ఉందా అని ప్రశ్నించారు.బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిదే అని కొనియాడారు. రాజకీయ లబ్ది కోసమే బిసి రిజర్వేషన్ అంశాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎత్తుకుందని విమర్శించారు. ప్రజలు తిరస్కరిస్తున్నా కాంగ్రెస్ కు బుద్ధి రాలేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్న 3 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని, నరేంద్ర మోడీ కులాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే బిసి జాబితాలో చేర్చిందని చెప్పారు. పెంచిన బిసి రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నాం అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే హైదరాబాద్ మెట్రో ఫేస్- 2 గురించి తెలంగాణ ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు చెబుతున్నారు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ మధ్యనే డిపీఆర్ కేంద్రానికి వచ్చింది.. మెట్రోపై అవగాహన లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడుతుంది.. మెట్రో గురించి కాంగ్రెస్ సర్కార్ ఇంకా సమాచారం ఇవ్వాల్సి ఉంది.. సీఎంకి మెట్రో గురించి అవగాహన లేదు.. మెట్రో లైన్ల నిర్వాహణ ఎవరు చేస్తారు.. నష్టాలు ఎవరు భరిస్తారు.. గతంలో ఇచ్చిన సంస్థకు రెండో దశ నిర్మాణ నిర్వాహణ ఇస్తారా.. కొత్త సంస్థ వస్తే వాటితో సమన్వయం ఒప్పందం అంశాలు కేంద్రానికి తెలియజేయాల్సి ఉంటు-ందన్నారు. మెట్రో విషయంలో కేంద్రం రాష్ట్రానికి సహకారంతో పాటు- నిధులను ఇస్తుంది.. మెట్రో విషయంలో కేంద్ర- రాష్ట్ర అధికారులతో సమావేశం ఏర్పాటు-కు మోడీ సర్కార్ సిద్ధంగా ఉంది అని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇక, నేను రాష్ట్ర అంశాలను అనేక సార్లు కేంద్రమంత్రుల దృష్టికి తీసుకెళ్లాను అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వేసే పనికిరాని ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను అని తేల్చి చెప్పారు. కేసీఆర్ ను కాపాడాలని రాహుల్ గాంధీ చూస్తున్నారు.. కాంగ్రెస్- బీఆర్ఎస్ పార్టీల మధ్య అవగాహన కుదిరింది.. ఇక, బండి సంజయ్- ఈటల రాజేందర్ విషయంలో బీజేపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని కిషన్ రెడ్డి తెలిపారు.

# బెంగాల్ తీరం దాటిన వాయుగుండం


**- నాలుగు రోజుల పాటు తేలికపాటి వర్షాలు**

**హైదరాబాద్,జూలై 25(తెలుగు - వెలుగు):** వాయువ్య బంగాళాఖాతం, బెంగాల్ తీర ప్రాంతంలో ఏర్పడిన వాయుగుండం పశ్చియ వాయువ్య దిశగా కదిలి ఉదయం బెంగాల్-బంగ్లా తీరాలను దాటిందని వాతావరణశాఖ తెలిపింది. సాగర్ ద్వీపానికి 80 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. రాబోయే 24గంటల్లో ఉత్తర ఒడిశా, జార్ఖండ్ మీదుగా వాయువ్య, పశ్చిమ దిశగా కదిలే అవకాశం ఉందని తెలిపింది. ఉత్తరప్రదేశ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా వాయుగుండం కేంద్రం వరకు ఉపరితల ద్రోణి సగటు- సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతుందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. రాగల నాలుగురోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, హన్మకొండ, జనగాం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది.



శనివారం రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్, వికారాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, ములుగు, వరంగల్, జనగాం, జయశంకర్, పెద్దపల్లి, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్‌లో వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఆసిఫాబాద్ జిల్లా రవీంద్రనగర్‌లో 7.5, కౌటాలలో 7.4, లోనవెల్లి 6.7 సెంటీ-మీటర్ల భారీ వర్షపాతం నమోదైంది.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
శనివారం,
26 జూలై 2025

నీలం మధు ముదిరాజ్ అన్న గారిని దేవుడి గుడిలో మధు అన్న చిత్రపటాన్ని పెట్టి,దైవ సమానంగా పూజిస్తున్నటువంటి తెలంగాణ సమాజం,,ఇంత భక్తుని మేమెప్పుడూ,ఎక్కడ కూడా చూడలేదు,చూడటానికి చాలా అద్భుతంగా అన్పిస్తుంది నీలం మధు ముదిరాజ్ అన్నగారికి ఒకటే విన్నపం,మిమ్మల్ని మేము గుండెల్లో పెట్టుకుని పూజిస్తాము,మీరు కూడా ఒక పోరాట యూదుడిగా పోరాటం చేసి బహుజన రాజ్యాన్ని సాధించాలని,తెలంగాణ ప్రజల ను దొరల బానిస సంకెళ్ల నుండి విముక్తి చెంది రాజ్యాధికారాన్ని తీసుకురావాలని కోరుకుంటున్నాం జై Bc జై బహుజన జై ముదిరాజ్



జిన్నారం భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులకు నమస్కారం రేపు ఉదయం 9 00.గంటలకు తేదీ 26 07 2025 శనివారం రోజున ఇంద్రేశం బచ్చు గూడెం చౌరస్తా దగ్గర ధర్నా కార్యక్రమం ఉన్నది శివనగర్ పెద్దకంచెర్ల నుండి పటాన్చెరు వరకు పూర్తిగా పాడైన రోడ్డు కావున పెద్ద ఎత్తున ఈ ధర్నా నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి గారు వస్తున్నారు అదేవిధంగా జిల్లా నాయకులు మండల నాయకులు రాష్ట్ర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు కావున దయచేసి ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు మన జిన్నారం మండలం నుంచి పెద్ద ఎత్తున వెళ్లాల్సిందిగా మనవి

## జహీరాబాద్ కార్మిక సంఘం అధ్యక్షుడికి సన్మానం



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జూలై 25:** జహీరాబాద్ వ్యవసాయ కార్మిక సంఘం నూతన మండల అధ్యక్షులుగా సుకుమార్ ఎన్నికయ్యారు వారిని జహీరాబాద్ బిజెపి మహిళ నాయకురాలు జ్యోతిబండార్ తీర్మాన్ మల్లన్న టీం మండల అధ్యక్షులు రాజేష్ ముదిరాజ్ కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా బిజెపి నాయకురాలు మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు

## మస్కట్ యువతి వివరాలు తెలుసుకున్న తహాశీల్దార్

**తెలుగువెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అశ్వారావుపేటకు చెందిన కొయ్య కావ్య అనే యువతి మస్కట్‌లో బ్రతుకుతెరువు పనికోసం ఎపికి చెందిన ఓ మద్యవర్తి మహిళ ద్వారా వెళ్ళడం జరిగింది. వెళ్ళిన తరువాత అక్కడ ఇబ్బందులు పడుతూ వెట్టిచాకిరికి గురై అనారోగ్యానికి గురైనట్లు సదరు యువతి ఇటీవల ఓ వీడియో విడుదల చేసిన నేపథ్యంలో అశ్వారావుపేటలో కుటుంభీకులు కావ్య ఇబ్బందులను తెలపడం జరిగింది. ఈక్రమంలో తహశీల్దార్ రామకృష్ణ యువతి ఇంటికి వెళ్ళి వివరాలు తెలుసుకున్నారు. ఈ క్రమంలో యువతి తల్లి మాట్లాడుతూ తన బిడ్డను రక్షించాలని వేడుకుంటూ కన్నీటిపర్యంతమైంది. కావున నా యొక్క కుమార్తెను ప్రభుత్వ సహాయంతో తిరిగి స్వదేశానికి తీసుకురావాలని ఆమె కోరింది.




## అనపర్తి ఏరియా ఆసుపత్రిలో అత్యుత్తమ వైద్య సేవలు : ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి ఏరియా ఆసుపత్రి మన పరిసర ప్రాంతాల్లోని ఆసుపత్రులన్నిటి కంటే అత్యుత్తమ సేవలందించడం జరుగుతుందని ప్రతి రోజూ 400 మంది ఓపి పేషెంట్లును చూసే స్థాయికి చేరుకుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అనపర్తి మండలం కుతుకులూరు ఎస్వీ ఎస్ ఫంక్షన్ హాల్లో సంజీవ్, జాజి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం, అవగాహనా ర్యాలీ ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కూడా ముఖ్యంగా పేద ప్రజలకు, నిరుపేదలకు ఉచిత వైద్య సౌకర్యం అందించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అదే విధంగా అనపర్తి ఏరియా ఆసుపత్రిలో రూ. 13 కోట్ల వ్యయంతో భవనాలు నిర్మాణం చేపట్టడం జరిగిందని,ఒక బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు అనుమతి రావడం జరిగిందని అది కూడా త్వరలో అందుబాటులోకి రావడం జరుగుతుందని,అదే విధంగా అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి తీసుకురానున్నామని ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు. నియోజకవర్గంలోని పెదపూడి సిహెచ్సిని కూడా ఆధునికంగా తీర్చి దిద్దడం జరుగుతుందని అక్కడ కూడా ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని ఈ వైద్య సేవలు ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి, ప్రముఖ వైద్యులు బిక్కిన గోపాలకృష్ణ, రమాదేవి, సర్పంచ్ గొల్లు హేమ తులసి, కర్రి చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ తేనెల శ్రీను, సంజీవ్, జాజి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణమాసం ఉత్సవాలు







శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం వీరన్న గూడెం (బొంతపల్లి)లో శ్రావణమాసం ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ఈ ఓ శశిధర్ గుప్తా మరియు ఆలయ చైర్మన్ ప్రతాప్ రెడ్డి స్వామివారికి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. శ్రావణమాసం నెలరోజులపాటు స్వామివారికి లక్ష బిల్వార్చన పూజ కార్యక్రమం జరుగుతుంది. అభిషేకాలు, ప్రస్తాయాలు, గండ దీపాలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు, ఉమామహేశ్వర స్వామి వ్రతాలు, అగ్నిగుండాలు, కోడె పూజలు, నంది వాహన సేవలు, మొదలగు పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. భద్రకాళి అమ్మవారి ఆలయం వద్ద కుంకుమార్చనలు ఓడిబియాలు పూజా కార్యక్రమం జరుగుతాయి. శ్రీభద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయానికి తెలంగాణ జిల్లాల నుంచే కాకుండా ఆంధ్ర కర్ణాటక మహారాష్ట్ర తమిళనాడు నుంచి కూడా భక్తులు అత్యధికంగా వచ్చి స్వామివారిని అమ్మవారిని దర్శించుకుంటారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈ ఓ శశిధర్ గుప్తా మరియు ఆలయ చైర్మన్ ప్రతాప్ రెడ్డి గార్లు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఐలా పరిధిలో మౌలిక వసతుల కల్పనకు సంపూర్ణ సహకారం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

● ఐల ప్రతినిధులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటన



**పటాన్చెరు:** పటాన్చెరు డివిజన్ పరిధిలోని పారిశ్రామికవాడలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తామని పటాన్చెరు శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు ఐలా ప్రతినిధులు ఇటీవల తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం వివిధ శాఖల అధికారులు, ఐలా ప్రతినిధులతో కలిసి పటాన్చెరు పట్టణ పరిధిలోని ఐలా పారిశ్రామికవాడలో పర్యటించారు. ప్రధానంగా పరిశ్రమలకు తాగునీటి సౌకర్యం లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వర్షాకాలంలో ఈదురు గాలుల మూలంగా విద్యుత్ లైన్లు తెగిపోవడం మూలంగా విద్యుత్ సరఫరాకు ఆటంకాలు ఎదురవుతున్నాయని.. నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వీటితో పాటు పారిశ్రామిక వాడలో నూతన రహదారుల ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ పారిశ్రామికవాడలో నూతన విద్యుత్ లైన్లతో పాటు నిరంతరాయ విద్యుత్ సరఫరాకు అనుగుణంగా లైన్లు ఏర్పాటు చేయాలని ట్రాన్స్కో డిఈ భాస్కర్ రావు ను ఆదేశించారు. అతి త్వరలో %ఎవీఓ% అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి పరిశ్రమకు మంచినీటి కనెక్షన్లు అందిస్తామని హామీ ఇచ్చారు. పరిశ్రమలలో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పారిశ్రామిక వేత్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఐలా చైర్మన్ సుధీర్ రెడ్డి, విద్యుత్ శాఖ డీఈ భాస్కర రావు, ఐలా ప్రతినిధులు రంజిత్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మొగడంపల్లీ మండలం మోతిమాత అమ్మ వారి ఆలయ కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం మంజూరు కావడంతో హర్షంవ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు





**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జూలై 25 :** పట్టణంలోని ఉజ్వల్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో డిసిసి ప్రధాన కార్యదర్శి ధనసిరి. మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలో మొదటి సారిగా ఉప్పర్ పల్లీ తండా గ్రామంలో మోతిమాత అమ్మ వారి ఆలయ కేంద్రానికి వచ్చారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం మంజూరుకి కృషి చేయ్యాలని మంత్రి దృష్టికి తీసుకెళ్ళడంతో వారు సానుకూలంగా స్పందించి మంజూరు కి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు మంజూరు చేశారు అని తెలిపారు. మొగడంపల్లీ మండలంలోని ఉప్పర్ పల్లీ తండా గ్రామంలో మోతిమాత అమ్మ వారి ఆలయ కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం మంజూరుకి కృషి చేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ,ఎం.పి.సురేష్ శెట్కార్,సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు డాసిద్దం.ఉజ్వల్ రెడ్డి హర్షవ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ యం.పి.పి.ప్రియాంక గుండా రెడ్డి,జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి,%ాజ% సెల్ అధ్యక్షుడు గోపాల్,ST సెల్ అధ్యక్షుడు చందర్,గోవర్ధన్ రెడ్డి,రూప్ సింగ్,రాజు పవార్, కన్నా నాయక్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీమా సంరక్షణ అనేది ప్రతి ఒక్క కుటుంబానికి అవసరం: ఎల్ఐసి డివిజినల్ మేనేజర్ సంధ్యారాణి




**తెలుగు వెలుగు జూలై 25:** శంకర్పల్లి బీమా సంరక్షణ అనేది ప్రతి ఒక్క కుటుంబానికి అవసరం అని భారతీయ జీవిత బీమా సంస్థ డివిజినల్ మేనేజర్ సంధ్యారాణి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం శంకర్‌పల్లి మండల కేంద్రానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ సుధాకర్ గౌడ్ ఈనెల 07/07/2025 తేదీన ఏడు పాలసీలు ఒకటే రోజు చేసి డివిజనల్ అధికారులచే శభాష్ అనిపించుకున్నాడు. అనంతరం ఎల్ఐసి ఏజెంట్ సుధాకర్ గౌడ్ ను పై అధికారులు ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుధాకర్ గౌడ్ లాంటి ఏజెంట్ ను ఆదర్శంగా తీసుకొని మరి కొంత మంది ముందుకు రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఇదే ఉత్సాహంతో రాబోయే రోజుల్లో మరెన్నో కుటుంబాలకు భీమా రక్షణను అందిస్తూ ఆర్థికంగా స్థిరపడేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎల్ఐసి ఏజెంట్లను కోరారు. ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరు బీమా చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో ప్రజలు బీమా తీసుకునేలా వారికి తెలియజెప్పి ఏజెంట్లు కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో వికారాబాద్ బ్రాంచ్ మేనేజర్ శ్రీరాములు, మార్కెటింగ్ మేనేజర్ ప్రసాదరావు, మేనేజర్ సేల్స్ ఏవీఎస్ సుధాకర్, వికారాబాద్ బ్రాంచ్ అభివృద్ధి అధికారి బాదం లక్ష్మీనారాయణ ఎల్ఐసి ఏజెంట్లు ఈ అశోక్ గౌడ్ కే సుధాకర్ విష్ణు వెంకట్ రెడ్డి , వికారాబాద్ ఏజెంట్లు పాలసీ హెూల్డర్లు తదితరులు పాల్గొన్నారు.

## ములకలపల్లి చేరుకున్న సిపిఐ అమరవీరుల స్మారక యాత్ర



**తెలుగువెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అశ్వరావుపేట వేదికగా ఈనెల 26,27 తేదీలలో జరగబోయే జిల్లా సిపిఐ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మణుగూరులో ప్రారంభించిన అమరవీరుల స్మారక జ్యోతి యాత్ర శుక్రవారం అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని ములకలపల్లి చేరుకుంది. ఈ క్రమంలో ములకలపల్లి మండల కార్యదర్శి యూసఫ్, మండల సహాయ కార్యదర్శి నరాటీ రమేష్, ములకలపల్లి మండల సిపిఐ నాయకులు ప్రజాసంఘాలు అమరవీరుల స్మారక యాత్రకు స్వాగతం పలుకుతూ ఈ యాత్రను అశ్వారావుపేట వరకు కొనసాగిస్తూ ఊరూరా ప్రచారం నిర్వహిస్తూ ముందుకు సాగాలని యాత్రలోపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉమ్మగాని హరీష్, సహాయ కార్యదర్శులు జాకీర్,వెంకట్, చంద్రగిరి ప్రసాద్,అన్వేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పవన్ సాయి,నాగేంద్రబాబు, గుండాల సుజన్, కమల్ రాజ్, వినయ్ పాల్గొనడం జరిగింది.

శనివారం,
26 జులై 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# వికసిత్ భారత్ నరేంద్ర మోడీ ప్రభుత్వ లక్ష్యం..

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుదిఅందే బాబయ్య..
- ఇచ్చిన హామీలు నెరవేర్చడం లో వైఫల్యం చెందిన కాంగ్రెస్ పార్టీ..
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించండి..
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుదినెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..





ఈరోజు బిజెపి చౌదరి గూడ మండల కేంద్రలో మండల అధ్యక్షులు ఎదిర రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి గారు, అందే బాబయ్య, మచ్చ సుధాకర్,భూపాల చారి,మనోహర్ రెడ్డి,యువమోర్చ రాష్ట్ర నాయకులు ప్యాట అశోక్,కోనేరు శ్రీను,ఎంకనోళ్ల వెంకటేష్,బోయ కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా అందే బాబయ్య మాట్లాడుతూ మోడీ ప్రధాన మంత్రి అయిన తరువాత దేశ అభివృద్ధి కోసం, అణగారిన ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, అవన్నీ ప్రజల వద్దకు తీసుకెళ్లాలని అన్నారు.రాష్ట్రం లో పదేళ్ళు బీఆర్ఎస్ పార్టీ అదేవిదంగా ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రజలను పూర్తిగా మోసం చేశాయని, ఆ రెండు పార్టీలు ఒకటేనని అన్నారు.కార్యకర్తలను నాయకులుగా గుర్తించే పార్టీ బిజెపి అని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కలిసి కట్టుగా పని చేయాలని, బిజెపి ఘన విజయం సాధిస్తుందని అన్నారు.ఈ సందర్బంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మోడీ నాయకత్వం లో భారతదేశం ఆర్థిక రంగంలో 5వ స్థానానికి చేరిందని, అదేవిదంగా అంత్యోదయ స్ఫూర్తియే లక్ష్యంగా బిజెపి పాలన కొనసాగుతుందని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక రకాల అమలు కాని హామీలతో అధికారం లోకి వచ్చి, ఇచ్చిన హామీలు నెరవేర్చడం లో పూర్తిగా వైఫల్యం చెందిందని ప్రజలకు పూర్తి అవగాహన ఉందని అన్నారు. అందుకోసం పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి 8 ఎంపీ సీట్లను ఇచ్చారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కి తెలంగాణ రాష్ట్రం లో స్థానమే లేదని, పదేళ్లుగా అధికారం లో ఉండి ప్రజలను పూర్తిగా మోసం చేసారని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలదే విజయమని,బిజెపి అఖండ విజయం సాధించబోతుందని అన్నారు.ఈ సందర్బంగా మచ్చ సుధాకర్ గారు,భూపాల చారి గారు,మనోహర్ రెడ్డి గార్లు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను సమన్వయము చేసి బిజెపి అభ్యర్థులను గెలిపించుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి గొల్ల రాజు,శవణ్,అనిల్ కుమార్ మరియు మండల బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# హ్యాపీ బర్త్ డే భరత్ సింహా రెడ్డి

- అయ్యవారిపల్లి కాంగ్రెస్ యువ నాయకులు భరత్ సింహారెడ్డి జన్మదిన వేడుకలు
- మలయాళ స్వామి ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం - పండ్ల పంపిణీ



ఫరూక్ నగర్ మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు భరత్ సింహారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పలు సామాజిక సేవ కార్యక్రమాలను చేపట్టారు. షాద్ నగర్ పట్టణంలోని శ్రీ మలయాల స్వామి వృద్ధాశ్రమంలో భరత సింహారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని చౌలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి అన్నదానం కార్యక్రమంతో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భరత్ సింహారెడ్డి మాట్లాడుతూ.. తన జన్మదిన పురస్కరించుకొని పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న తన మిత్రబృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి తదితర ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ ద్వారా పలు సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పలువురు మాట్లాడుతూ.. భరత సింహారెడ్డి నడిపిన రోజు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.

# చటన్‌పల్లి ఫ్లైఓవర్ నిర్మాణానికి స్థల పరిశీలన.. 184 కోట్ల ప్రాజెక్టుకు వేగం



రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చటన్‌పల్లి ప్రాంతంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వై-ఆకార ఫ్లైఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులకు గ్రీన్ సిగ్నల్ సన్నిహితమవుతోంది. ఈ ప్రాజెక్టును రూ.184 కోట్ల వ్యయంతో చేపట్టేందుకు చటన్‌పల్లి వద్ద శుక్రవారం ఆర్%డ%బీ అధికారులు స్థానిక నాయకులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు నిర్మాణానికి అవసరమైన కొలతలు సూచించడంతో పాటు, రైల్వే శాఖ నుండి 24 మీటర్ల అనుమతి త్వరలో వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అనుమతులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. స్థల పరిశీలనలో ఆర్%డ%బీ ఏఈ రవీందర్, కాంట్రాక్టర్ సందీప్ కుమార్ %డ% టి.వి.రావు, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, సీనియర్ నాయకులు అగ్గనూర్ బస్వం, చెంది తిరుపతి రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, రవికుమార్, నీరటి వాసు, చందులాల్, శేఖరప్ప, శంకర్, సందీప్ రెడ్డి, ఖదీర్, ముబారక్ అలీ ఖాన్, శేఖర్, రవితేజ, రమేష్, రాజుల యదయ్య, మన్నె రవి ముదిరాజ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.ప్రజలకు ట్రాఫిక్ నాశనాన్ని తగ్గిస్తూ, భవిష్యత్తు పట్టణ వృద్ధికి తోడ్పడేలా ఈ ఫ్లైఓవర్ బ్రిడ్జ్ కీలకంగా మారనుందని నాయకులు పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

- బిజెపి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ పిలుపు
- హాజరైన బిజెపి నేతలు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, బాబయ్య





వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఫరూక్ నగర్ మండలం స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల మండల అధ్యక్షులు పిట్టల సురేష్ ఆధ్వర్యంలో మండలంలోని మొలిగిద్ద గ్రామంలో ఠాగూర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫరూఖ్ నగర్ మండల ప్రబారి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య పాల్గొనడం జరిగింది. కార్యకర్తలను ఉద్దేశించి రాజ్ భూపాల్ గౌడ్ గారు మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంట్ ఎన్నికల్లో ఫరూక్నగర్ మండలంలో ప్రజలు మోదీ గారి వైపు మొగ్గ చూపారని అన్నారు త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధికంగా ఎంపిటిసి సీట్లు మరియు జెడ్పిటిసి కైవసం చేసుకునే విధంగా కష్టపడాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలను నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతులను చేయాలని పిలుపునిచ్చారు. విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని కోరారు. ప్రజలు బిజెపి కి ఓట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారు కాబట్టి మనం సద్వినియోగపర్చుకోవాలని అన్నారు. అందె బాబయ్య మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వమే కాబట్టి కష్టపడి పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిద్దాం అని అన్నారు.ఈయొక్క కార్యక్రమంలో బిజెపి మండల ఇంచార్జి ఇస్నాతి శ్రీనివాస్,బీజేవైఎం నాయకులు వంశీకృష్ణ, వెంకనోళ్ల వెంకటేష్, లష్కర్ నాయక్, శ్యామ్ సుందర్ రెడ్డి, రఘు గౌడ్, మిద్దె గణేష్, వీట్యాల నర్సింహా, వెంకటేష్, నర్సిములు, ఆంజనేయులు, ప్రశాంత్ , రాజు నాయక్, దినేష్ మరియు పోలింగ్ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జి లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో భాగీదారి న్యాయ్ సమ్మేళన్'లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





శుక్రవారం ఢిల్లీలోని తల్కటోరా స్టేడియంలో పార్టీ ఓబీసీ సెల్ నిర్వహించిన 'భాగీదారి న్యాయ్ సమ్మేళన్'లో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ఎంపీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలన్నింటిలో కుల గణన మరియు "జనాభా ఎక్స్-రే" నిర్వహణకు పార్టీ నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు. మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. కుల ఆధారిత జనాభా గణనను మరియు రిజర్వేషన్లపై 50% పరిమితిని తొలగించాలని డిమాండ్ చేశారు. విద్యాపరంగా వెనుకబడిన వారికి రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, రాజ్ ఠాకూర్, ఎంపీ మల్లు రవి, మాజీ ఎంపీ హనుమంత్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాయికల్ శ్రీనివాస్, అప్పరెడ్డిగూడ మాజి డిప్యూటీ సర్పంచ్ సీతారాం తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు మేధస్సు.. మొక్కలకు ఉషస్సు..

- వివేకానంద బాలికల ఉన్నత పాఠశాల డైరెక్టర్ రవి ప్రకాష్ హర్మల్
- పాఠశాలలో మొక్కలు నాటిన విద్యార్థులు

విద్యార్థుల మేధస్సు లాగే మొక్కలు కూడా ఉషస్సులు పంచాలని, పర్యావరణ పరిరక్షణ ఆవిష్కరించాలని షాద్ నగర్ వివేకానంద బాలికల ఉన్నత పాఠశాల డైరెక్టర్ రవి ప్రకాష్ హర్మల్ అన్నారు. పాఠశాలలో విద్యార్థుల చేత హరితహారం లో భాగంగా శుక్రవారం మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో పచ్చని చెట్లతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటే విద్యార్థులు చక్కగా చదువుకొని భవితవ్యం వైపు నడుస్తారని ఆయన పేర్కొన్నారు. ప్రిన్సిపల్ సీతా లక్ష్మి, ఉపాధ్యాయులు అనూష, సత్యాంజలి, షాహిన, మహేశ్వరి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మొగుడంపల్లి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి




**తెలుగు వెలుగు ప్రతినిధి జులై 25:** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల నాయకులు తాసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు బదిలీలు పదోనంతల షెడ్యూల్ విడుదల చేయాలని, ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు జీ. ఓ 25 సవరిస్తూ ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరూ ఉపాధ్యాయులు ఉండేలా చూడాలని సూచించారు. పెండింగ్ బిల్లులు, పెన్షన్ బెనిఫిట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు

# లయన్ మదన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



లయన్స్ క్లబ్ అఫ్ షాద్ నగర్ సేవా సంకల్ప్ ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణ గ్రేడ్ -1 గ్రంథాలయం చైర్మన్ %డ% లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ లయన్ మదన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా క్లబ్ అధ్యక్షులు లయన్ రవికుమార్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యుల సమక్షంలో కేకును కట్ చేసి అనంతరం మొక్కలు నాటినారు. తదుపరి రోడ్డు పక్కన ఉండే చిరు వ్యాపారులకు గొడుగులను అందచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో లయన్ సభ్యులు రామకృష్ణ రెడ్డి, లక్ష్మీపతి రెడ్డి, నర్సింహా రెడ్డి, హరీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రాజ్ ఘాట్‌ను సందర్శించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



అహింసా సిద్ధాంతానికి మారుపేరుగా నిలిచిన గాంధీ మహాత్ముడి సమాధి రాజ్ ఘాట్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ శ్రీనివాస్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన కలెక్టర్

**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జులై 25:** జరాసంఘం మండలం బర్దిపూర్ ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ ప్రావీణ్య శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి ఎలా చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడాన్ని పరిశీలించారు. పాఠశాలలో మౌలిక పరిస్థితులు కల్పించేలా చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు ఆమె వెంట అదనపు కలెక్టర్ మాధురి ఆర్డీవో రాంరెడ్డి.పదోనోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉన్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం, 26 జులై 2025



# పేద కార్మికుల సమస్యల పరిష్కరించి సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

**మంత్రికి వినతి పత్రం అందించిన చైర్మన్ కే లక్ష్మయ్య బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం..**

పేద కార్మికులు వర్కర్ల గురించి సంక్షేమ పరంగా సహాయం చేయాలని కార్మిక ఉపాధి శాఖ మంత్రి గారిని కలిసి వారి సమస్యలను విన్నవించిన జాతీయ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం చైర్మన్ కే లక్ష్మయ్య బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. భవన నిర్మాణ కార్మికులు మరియు పేద కూలీలు, కార్మిక వర్కర్లకు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు అందేలా సహాయపడాలని కోరారు. కార్మికులు మరియు పేదలకు కూలీలను అన్ని విధాల ఆదుకోవాలని బీసీ ఫెడరేషన్ మరియు బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో కార్మిక శాఖ మాత్యులు వివేక్ గారికి మేమోరాండం సమర్పించడం జరిగింది. పేదలైన భవన నిర్మాణ కార్మికులు మరియు కూలీలకు ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులు మరియు కూలీల డిమాండ్స్ కు పరిష్కారం చూపాలి..01. డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని అన్ని విధాల సహాయ పడాలని కోరడం జరిగింది. 2. విద్య విషయంలో పేదలకు కార్మిక సోదర సోదరీమణుల వారి పిల్లలకు హాస్టల్లో సీట్లు కేటాయించి ఉచిత విద్య నేర్చుకునే విధంగా సహాయం చేయాలని పేర్కొనడం జరిగింది. 3. వైద్యం విషయంలో ఇన్సూరెన్స్ ద్వారా భవన నిర్మాణ కార్మికులకు ఉపాధిలో ఉన్న వర్కర్స్ కు హాస్పిటల్స్ లో చికిత్స చేసుకోవడానికి సహాయ పడాలని మనవి చేయడం జరిగింది. 4. విదేశీ విద్యలకు 20 లక్షల రుణం మంజూరు చేయాలని కోరడం జరిగింది. 5. సంఘాలకు స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసి సంక్షేమం దృష్టితో సహాయ పడాలని కోరడం జరిగింది 6. గర్భిణీ స్త్రీలకు కాన్పు ఖర్చుల కింద లక్ష రూపాయలు కేటాయించాలని పేర్కొనడం జరిగింది 7. యాక్సిడెంట్లో మరణించిన కార్మికులకు 10 లక్షల సాయం అంబులెన్స్ ఖర్చులు కూడా భరించాలని కోరడం జరిగింది .8. ప్రమాదం జరిగి ప్రాణం కోల్పోయినప్పుడు లేదా కాలుచేయి అవయవ లోపం జరిగిన కూడా అన్ని విధాల సహాయం చేయాలని కోరడం జరిగింది. అవసరం ఉన్నంతవరకు పేదలైన కార్మికులకు మరియు వర్కర్స్ కు సహాయ పడాలని ప్రభుత్వం ద్వారా అన్ని విధాల ఆదుకోవాలని మంత్రికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, చైర్మన్ లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి అనంతయ్య, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, మాజీ డిఎస్పి పోలీస్ బంటు రాములు, అనంతయ్య కుమార్ యాదవ్, కార్యదర్శి మేకు నరే ఆనంద్, రాష్ట్ర కార్యదర్శి కాశీనాథ్, జిహెచ్ఎంసి ప్రధాన కార్యదర్శి కిషన్, సలహాదారు అనంతయ్య, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున రావు, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఉప్పరి కిష్టయ్య గ్రేటర్ హైదరాబాద్ నాయకులు ప్రదీప్ మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని కార్మిక సోదరులు కలిసి మెమొరండం సమర్పించడం జరిగింది.





## వీర జవాన్ల విగ్రహాలకు ఎమ్మెల్యే నల్లమిల్లి నివాళి



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో(అనపర్తి, రాజమహేంద్రవరం):** కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ పై భారతదేశం సాధించిన చిరస్మరణీయ విజయాన్ని జరుపుకునే కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో అమరులైన వీర జవాన్ల విగ్రహాలకు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు నివాళులర్పించారు. శుక్రవారం రాజమహేంద్రవరం లాలాచెరువు సెంటర్లో అమరవీరుల స్మారక స్థూపం వద్ద కార్గిల్ యుద్ధంలో అమరులైన వీర జవానుల విగ్రహాల వద్ద కొవ్వొత్తులు వెలిగించి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఎమ్మెల్సీ సోము వీర్రాజు, తూ.గో.జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ఘన నివాళులర్పించారు. పలువురు బిజెపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ అభివృద్ధి భక్తాగ్రేసులదే

**• షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు • జానంపేట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సంప్రోక్షణ కార్యక్రమాలు • 25 రోజులపాటు గర్భాలయంలో మరమ్మత్తులు • బాలాలయంలో స్వామివారి దర్శనానికి ఏర్పాట్లు • చరిత్ర కలిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి బాధ్యత భక్తులదే • హాజరైన సీఐ విజయ్ కుమార్, మీడియా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, భక్తులు**

జానంపేట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ అభివృద్ధి భక్తాగ్రేసులదేనని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు స్పష్టం చేశారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని జానంపేట శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి పురాతన చరిత్ర గల ఆలయంలో సంప్రోక్షణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గర్భాలయంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ట జరిగి పాతికేళ్లు గడిచిన సందర్భంగా ఆలయ సంప్రోక్షణ, అదేవిధంగా గర్భాలయంలో మరమ్మత్తులు చేపట్టనున్నట్లు బక్కని నరసింహులు తెలిపారు. దాదాపు 25 రోజులపాటు జరిగే ఈ మరమత్తు కార్యక్రమాల అనంతరం పవిత్రోత్సవాలు, మహా కుంభాభిషేకం కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. పురాణాల ప్రకారం బహమనీ సుల్తానుల చరిత్ర ప్రకారం పెద్ద జానమ్మపేటలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర దేవాలయాన్ని 1692లో అప్పటి వనపర్తి రాజ సంస్థానాదిశలు సవాయి వెంకట్ రెడ్డి ఈ ఆలయాన్ని నిర్మించాలని మాజీ ఎమ్మెల్యే బక్కనే తెలిపారు. వనపర్తి రాజు బహిర్ గోపాలరావు శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు కావడంతో ఈ ప్రాంతంలో షాద్ నగర్ నుండి హల్వాల సికింద్రాబాద్ వరకు ఎన్నో వెంకటేశ్వర స్వామి దేవాలయాలను ఆనాడు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. 1724 తర్వాత ఆలయ బాగోగులు కరువై శిధిలావస్థకు జానంపేట శ్రీలక్ష్మి వెంకటేశ్వర దేవాలయం చేరుకుందని ఆ తర్వాత 1994లో తాను ఎమ్మెల్యేగా గెలుపొందాక, తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) దేవస్థానం బోర్డు సభ్యుడిగా ఉన్న సమయంలో ఈ దేవాలయాన్ని తిరుమల తిరుపతి దేవస్థాన ప్రధాన పూజారి మాడంబాకం శ్రీనివాస భట్టాచార్యులు అగమశాస్త్ర ప్రకారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవాలయాన్ని మరమ్మత్తులు చేయించి పాతికేళ్ల క్రితం తిరుపతి నుండి మూలవిరాట్ శిలా విగ్రహాన్ని తెప్పించి పున ప్రతిష్ట చేశామని బక్కని తెలిపారు. ఎంతో చారిత్రాత్మకమైన ఈ దేవాలయాన్ని ఆనాటి నుండి ఈనాటి వరకు భక్తులు సందర్శిస్తున్నారని కర్ణాటక మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి విదేశాల నుండి భక్తులు ఇక్కడికి స్వామివారి దర్శనానికి వస్తుంటారని తెలిపారు. ఈ దేవాలయాన్ని మరమ్మతులు చేసి నేటి వరకు దేవాలయ సంరక్షణ చేపడుతున్న భక్త కేసులదే ఇదంతా పుణ్యమని వారికి జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. **మరమ్మత్తు పనులను ప్రారంభించిన "బక్కని"** శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం గర్భాలయంలో సంరక్షణ కార్యక్రమాలను శుక్రవారం వేద పండితులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయి. గర్భాలయంలో మరుమత్తు పనులను మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సిఐ విజయ్ కుమార్, ప్రముఖులు భక్తులు పలమట్ల బాలరాజ్, సాయిశ్వర్ రెడ్డి, కిషన్ సెట్, ప్రముఖ పాత్రికేయుడు లట్టుపల్లి మోహన్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కెపి, రాఘవేందర్ గౌడ్, రాకేష్, క్రిష్, ఎస్బి బాలు, జగన్, ఆలయ నిర్వాహకులు భూపాల్ తదితర భక్తులు పాల్గొన్నారు..





## శంకర్పల్లి మున్సిపల్ పోలీస్ స్టేషన్లో కౌశిక్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలి

**- శంకర్పల్లి మార్కెట్ వైస్ చైర్మన్ కాసెట్టి చంద్రమోహన్ ఫిర్యాదు**









**తెలుగు వెలుగు జూలై 25:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని శంకర్పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ రెడ్డి శంకర్ పల్లి పోలీస్ స్టేషన్, మోకిల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పాడి కౌశిక్ రెడ్డి పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ ఆదేశాలతో పలు అంశాలపై అధికారుల సర్వే



**తెలుగు - వెలుగు, తూ. గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే లో భాగంగా గ్రామాల్లో పరిశుభ్రత,పారిశుధ్యం వంటి పలు అంశాలు పై వార్షిక సర్వే చేపడుతున్నట్టు జిల్లా కో ఆర్డినేటర్ బి. పద్మిని తెలిపారు. శుక్రవారం అనపర్తి మండలం పొలమూరులో ఎంపిడివో ఎమ్. రామకృష్ణారెడ్డి, డిప్యూటీ ఎంపిడివో శ్రీకాంత్ రెడ్డి, అధికారులు పర్యటించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో భాగంగా గ్రామాల్లో పర్యటించి పలు విభాగాల్లో పారిశుద్ధ్య సంబంధిత అంశాలను గుర్తించి వాటిని కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. దీనికి సంబంధించి ప్రభుత్వం మండల పరిధిలో మూడు గ్రామాలను ఎంపిక చేయగా శుక్రవారం మూడు బృందాలు కొప్పవరం,పొలమూరు, మహేంద్రవాడ గ్రామాల్లో పర్యటించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, ఆలయాలు, జనావాసాలు వద్ద మరుగుదొడ్లు, డ్రైనేజి వ్యవస్థ, పరిసరాల పరిశుభ్రత వంటి పలు అంశాలను అధికారులు తనిఖీ చేసారు. వివిధ అంశాలను ప్రామాణికంగా తీసుకుని ఏటా కేంద్ర ప్రభుత్వం అవార్డులు ప్రకటిస్తుందని దీనిలో భాగంగానే గ్రామాల్లో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సర్వే చేపడుతున్నట్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి జి నాగ సుబ్రహ్మణ్యం, డిపిఓ కార్యాలయ రిసోర్స్ పర్సన్ సతీష్, సచివాలయ అధికారులు, సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి


**• కల్తీ వితనలు అరికట్టాలి: సిపిఎం డిమాండ్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 25 తెలుగు వెలుగు :**వికారాబాద్ జిల్లా కేంద్రంలోనీ సీఐటీయూ కార్యాలయంలో సిపిఎం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఎరుకల సతీష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకట్ రాములు మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత రైతాంగానికి ఎరువులు విత్తనాలు అందుబాటులోకి ఉంచకుండా చేస్తున్నారు. రైతులనడ్డి విరుస్తూ కార్పొరేట్లకు ఊడిగం చేస్తు, కార్పొరేట్లకు దేశ సంపదను, భూములను కట్టబెడుతుంది. దేశాన్నీ సర్వ నాశనం చేసేందుకు పూనుకున్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఎరువులు అందుబాటులో ఉంచాలి. కల్తీ విత్తనాలు అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి అన్నారు. రైతులు ఎరువులకోసం మందుల ఎరువులు దుకాణాలముందు బజార్లలో ఆందోళనలు చేస్తుంటే సాధ్యం చేస్తుంది. రాష్ట్ర జిల్లా అధికారులు వెంటనే స్పందించి రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా అధికారులు రైతుల పట్ల నిర్లక్షం చేస్తూ పెద్ద పెద్ద భూస్వాములకు, వ్యాపార వేత్తలకు ఊడిగం చేస్తున్నారు. ఎరువులు అందుబాటులో ఉన్న బ్లాక్ మార్కెట్లో ఎక్కువ ధరలకు అమ్ముకుంటుంటే సాధ్యం చూస్తున్నారు.. జిల్లా అధికారులు వెంటనే కండ్లు తెరచి రైతులకు ఎరువులు మందులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని, కల్తీ విత్తనాలు అరికట్టాలి, అన్ని రకాల ఎరువులు సబ్సిడీలు ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము అన్నారు. లేనిచో జిల్లా వ్యవసాయ కార్యాలయం ముందు ఆందోళనలు చేస్తామని హెచ్చరిస్తున్నాము. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుదర్శన్, సతీష్, నవీన్ నాయకులు కార్యకర్తలు శ్రీనివాస్, శ్రీను నాయక్, జనార్ధన్ పాల్గొన్నారు.



## జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి ఆహ్వానం

**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**తూర్పుగోదావరి జిల్లా ఎస్సీ సెల్ విస్తృత కార్యవర్గ సమావేశానికి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాలి వేణు మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్సీపి అనపర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డిని ఆహ్వానించారు. శుక్రవారం అనపర్తి గంగిరెడ్డి నర్సింగ్ హెూమ్ లో మాజీ ఎమ్మెల్యే "సత్తి" ని కలిసి ఈనెల 27న రాజమండ్రి సంహిత కన్వెన్షన్ హాల్లో జరిగే జిల్లా ఎస్సి సెల్ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి వేణు ఆహ్వానించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ సంస్థాగత నిర్మాణం అంశంపై చర్చ జరగనుంది.



## పరిశుభ్రత మహిళలదే బాధ్యత : ఎంపిడివో నరేంద్ర రెడ్డి



**తెలుగు – వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం దోమాడ లో ఎంపీడీవో కె నరేంద్ర మోడీ, డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్య నారాయణరెడ్డి పర్యటించి తడి పొడి చెత్త విడివిడిగా ఇవ్వాల్సిన బాధ్యతను ప్రజలకు వివరించారు. శుక్రవారం గ్రామంలో మహిళలకు ఐఈసి ఆక్టివిటీ నిర్వహించి గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలని అందుకు స్త్రీలే బాధ్యత తీసుకోవాలని ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో సూచించారు. ప్రతి శనివారం పొడి చెత్త తీసుకెళ్తారని, రోజు విడిచి రోజు పొడి చెత్త పారిశుధ్య సిబ్బంది తీసుకెళ్లడం జరుగుతుందని ప్రజలు తదనుగుణంగా సిబ్బందికి చెత్తను అందించి పరిశుభ్రత పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీఓకే నరేంద్ర రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యన్నారాయణరెడ్డి ప్రజలకు వివరించారు.

## పుట్టినరోజు వేడుకకి హాజరై ఆర్యా యాదవ్‌నీ ఆశీర్వదించిన

- నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి
- మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి

**నెక్కొండ జులై 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన జక్కుల వర్షిని– నాగరాజు ల దంపతుల కుమారుడు ఆర్య యాదవ్ పుట్టినరోజు వేడుకకి హాజరై చిన్నారుడిని ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డి సి సి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్,నర్సంపేట కోర్టు ఏసిపి అడ్వకేట్ బండి శివకుమార్,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లౌడీయ తిరుమల్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,సోషల్ మీడియా కోఆర్డినేటర్ తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్కూరి కొండల్ రెడ్డి, కోల వెంకన్న, సురేందర్,కత్తుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

**- ఆర్.వెంకట నాగ సంతోష్ సెల్స్ ఆఫీసర్**

**యాదాద్రి భువనగిరి జిల్లా జులై 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని మానిక్య నిలయ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ఆవరణలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సేల్స్ ఆఫీసర్ ఆర్ వెంకట నాగ సంతోష్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ అన్ని ఏజెన్సీ ఆవరణలలో మొక్కలు నాటాలని పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. వంట గ్యాస్ భద్రతా నియామాలపై సూచనలు ఇచ్చారు. ప్రతి ఏజెన్సీలలో భద్రతా నియమాలు ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ ప్రతికంఠం దుష్యంత్ రాజు,మాజీ జడ్పీటీసీ పూర్ణ చందర్ రాజు, మేనేజర్ మురళీ, దివ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు ప్రజలకు విజ్ఞప్తి చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**యాదాద్రి భువనగిరి జిల్లా జులై 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో, ప్రతి ఒక్కరు ఇంట్లోనే ఉండాలి, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు వెళ్లండి. వాగులు పొంగే ప్రమాదం ఉంది. చెట్లు, విద్యుత్ స్తంభాలు, లోతట్టు ప్రాంతాలకు దూరంగా ఉండండి. ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి, సహాయ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట జులై 25:** రామన్నపేట మండలం నిర్నేముల గ్రామానికి చెందిన నోముల ప్రవీణ్ జన్మదినం సందర్భంగా శాలువాతో సత్కరించి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియ జేసిన., ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల నరసింహ చల్ల సత్య ప్రకాష్ పెరుమాండ్ల నవీన్ నోముల చిరంజీవి నోముల విష్ణు నోముల కృష్ణసామాజిక కార్యకర్త నోముల యాదగిరి పాల్గొన్నారు

# ఘనంగా “ఆది”నారాయణరెడ్డి జన్మదిన వేడుక

### మర్మం తెలియని ముక్కుసూటి నేత “ఆది”

**తెలుగు – వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి స్పెషల్ న్యూస్):** రాజకీయాల్లో నిర్మోహమాటంగా, ముక్కుసూటిగా వ్యవహరిస్తే మంచికంటే చెడుగానే ఎక్కువ ప్రచారం జరుగుతోంది.అలా వ్యవహరించే నేతలు రాజకీయాల్లో చాలా అరుదుగా ఉండటం జరుగుతుంది.అలాంటివి ఏమీ పట్టించుకోకుండా తనను నమ్మిన వారి కోసం దేనికైనా రెడీ అంటూ దూసుకెళ్ళే స్వభావం గల నేతలు బహుశా చాలా అరుదుగా ఉంటారనేది జగమెరిగిన సత్యం.ఇటువంటి స్వభావం నమ్మిన స్నేహితులు లేదా పార్టీ నేతలు,అనుచర గణాన్ని కాపాడుకునే గొప్ప వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి మల్లిడి ఆదినారాయణ రెడ్డి(ఆది).”ఆది” స్వభావం తెలిసిన ఎవరూ అదే విధంగా ఆయనను దగ్గరగా చూసిన వారెవ్వరూ ఆయనను వదులు కోవడానికి,దూరం చేసు కోవడానికి ససేమిరా ఒప్పుకోరు.తనను నమ్మిన వారికోసం ఎంతవరకైనా వెళ్ళేందుకు వెనుకంజ వేయని





వ్యక్తి “ఆది”నారాయణరెడ్డి. గతంలో ఆదినారాయణ రెడ్డిని తమ స్వప్రయోజనాలకు ఉపయోగించుకుని ఆయన వెనుక ఉంటూనే వెనకాల చెడ్డగా ప్రచారం చేసిన వ్యక్తులు కూడా లేకపోలేదు.అయితే ఇవేమీ లెక్క చేయకుండా “తనదారి రహదారి” అంటూ ముక్కుసూటిగా వ్యవహరించే మంచి నేత”ఆది”.కాగా శుక్రవారం “ఆది”జన్మదినోత్సవం అనపర్తిలో స్నేహితులు, అభిమానులు ఆది యూత్ సభ్యులు, పలువురు కూటమి నేతల మధ్య ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కేక్ కట్ చేయించి ఆదినారాయణ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), మల్లిడి కృష్ణారెడ్డి, చిర్ల సురేంద్ర రెడ్డి (సిరి),మాజీ జెడ్పిటిసి కర్రి శేషారత్నం, కూటమి నేతలు కర్రి వెంకటరామారెడ్డి, ఓగిరెడ్డి రాధ,ఓగిరెడ్డి సత్తిరెడ్డి (జమిందార్), కె ఎస్ ఎన్ రెడ్డి ఇంకా పలువురు ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు,ఆది యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వయోజనులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

- జాయింట్ కలెక్టర్ అదితి సింగ్
- ఉల్లాస్ పథకం పై జేసీ అదితి సింగ్ అధ్యక్షతన జిల్లాస్థాయి కన్వర్జన్స్ సమావేశం

**కడప జులై 25:-** నిరక్షరాస్యులైన వయోజనులం దరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం లో భాగంగా ఉల్లాస్ పథకాన్ని రూపొందించినట్లు జేసీ అదితి సింగ్ పేర్కొన్నారు.శుక్రవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో అడల్ట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో అండర్‌స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ ఉల్లాస్ పథకం పై జేసీ అదితి సింగ్ అధ్యక్షతన జిల్లాస్థాయి కన్వర్జేన్స్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో జేసీ అదితి సింగ్ మాట్లాడుతూ... దేశంలో 2029 సంవత్సరం నాటికి 100%అక్షరాస్యతను సాధించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఉల్లాస్ పథకాన్ని అమలు చేస్తున్నాయని అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అక్షర ఆంధ్ర పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు.15– 59 సం. మధ్య వయసు ఉండి చదువు ఆపేసిన లేదా చదువుకొని పెద్దలను గుర్తించి అక్షరాస్యతను అందించి వారికి ప్రాథమిక విద్య, డిజిటల్ విద్య, మరియు ఆర్థిక విద్యను వాలంటీర్ టీచర్ ద్వారా అందించడమే ఉల్లాస్ పథక లక్ష్యమని తెలిపారు. గత 2024–25 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 23,170 మంది నిరక్షరాస్యులను లక్ష్యంగా నిర్దేశించుకోగా అందులో 87% ఉత్తీర్ణత సాధించామన్నారు. ప్రస్తుత 2025–26 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ, అర్బన్ ప్రాంతాలలోని నిరక్షరాస్యులను గుర్తించడానికి రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల మందిని లక్ష్యంగా పెట్టుకోగా జిల్లాలో మొత్తం 1,01465 మంది నిరక్షరాస్యులను గుర్తించడానికి లక్ష్యంగా



పెట్టుకున్నామని తెలిపారు. ఇందులో డిఆర్డిఏ నుంచి 69,332 మంది మహిళలు, ఉపాధి హామీ కూలీల నుంచి 12,892 మంది పురుషులు, అర్బన్ లో మెప్మా నుంచి మహిళలు, పురుషులు కలిపి 19241 మందిని లక్ష్యంగా గుర్తించామని వారిపై దృష్టి సారించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు.ఈనెల జులై 25 నుంచి ఆగస్టు 2 వరకు డిఆర్డిఏ క్లస్టర్ కోఆర్డినేటర్, మెప్మా ఆర్పీలు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది,విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో నిరక్షరాస్యుల సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. డి ఆర్ డి ఏ, జిల్లా విద్యాశాఖ, ఎన్ ఆర్ ఈ జి ఎస్, మెప్మా,ఐసిడిఎస్, గ్రామీణ, వార్డు సచివాలయ సిబ్బంది, సమన్వయ సహకారంతో పనిచేయాలని సూచించారు.ఈ పథకం ద్వారా గుర్తించబడిన నిరక్షరాస్యులను వచ్చేనెల ఆగస్టు 7వ తేదీ నుంచి ఫిబ్రవరి నెల వరకు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం, జీవన నైపుణ్యాలు, వృత్తి నైపుణ్యాలు, ప్రాథమిక విద్య,నిరంతర విద్య వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ప్రత్యేకంగా ఆర్థిక,డిజిటల్, క్రియాత్మక అక్షరాస్యతకు సంబంధించిన అంశాలపై టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వీడియోల ద్వారా శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు.శిక్షణా తరగతులు ఎంపిక చేసిన అంగన్వాడీ కేంద్రాలు, ప్రైమరీ పాఠశాలలలు, కమ్యూనిటీ కేంద్రాలలో ఆరు నెలల పాటు సాయంత్రం వేళల్లో నిర్వహించబడతాయని తెలిపారు.శిక్షణా తరగతులు పూర్తి చేసుకున్న వారికి వచ్చే సంవత్సరం మార్చి నెలలో అసెస్మెంట్ టెస్ట్ నిర్వహించి అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ ద్వారా సర్టిఫికెట్స్ లు అందజేస్తామని తెలిపారు.అలాగే ఎంపీడీవోలు ఎంఈవోలు, మున్సిపల్ కమిషనర్, సిటీ మిషన్ మేనేజర్స్, మరియు అడల్ట్ ఎడ్యుకేషన్ సిబ్బంది కి ఈ నెల 29వ తేదీన జిల్లా స్థాయి ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను, ఆగస్టు మొదటి వారంలో వాలంటీర్స్ టీచర్స్ విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్, క్లస్టర్ కోఆర్డినేటర్స్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, కమ్యూనిటీ ఆర్గనైజర్స్, విలేజ్ వార్డ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లకు మండల స్థాయి ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను నిర్వహిస్తామని తెలిపారు. ఈ పథకానికి సంబంధించి జిల్లా స్థాయి కమిటీలో చైర్మన్ గా జిల్లా కలెక్టర్ వ్యవహరించనున్నారని, మెంబర్ కన్వీనర్ గా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్, సభ్యులుగా జెడ్పి సీఈవో,డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్,ఉమెన్ వెల్ఫేర్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్,డిపిఓ, డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, డి పి ఆర్ ఓ, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారులు ఉంటారని తెలిపారు. అలాగే మండల స్థాయిలో ఎంపీడీవోలు, మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమిషనర్లు చైర్మన్లుగా ఇతర సభ్యులు ఉంటారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి ఎం .వి సుబ్బారెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, డిఆర్డిఏ, డీఈఓ, జి ఎస్ డబ్ల్యూ ఎస్, డ్వామా, జిల్లా పరిషత్, మెప్మా,జిల్లా పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల మార్కెట్ యార్డ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

**పులివెందుల, జూలై 25:–** రైతులు తాము పండించిన ఉత్పత్తులను మరింత మెరుగైన ధరలకు విక్రయించేందుకు ఈ – నామ్ (జాతీయ వ్యవసాయ మార్కెట్) వ్యవస్థలో అవకాశం ఉంటుందని ఈ దిశగా పులి వెందుల మార్కెట్ యార్డ్ లో ఈ నెలలోనే ఈ–నామ్ వ్యవస్థను తీసుకువస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా పులివెందుల మార్కెట్ యార్డ్ ను ఆకస్మిక తనిఖీ చేసి చీనీ రైతులతో ఈ పంటకు అందుతున్న ధరలు, మార్కెట్ లో ఎదుర్కొంటున్న సమస్యలు, సంబంధిత అంశాలపై రైతులతో చర్చించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించే చీని పంట సంవత్సరంలో రెండు దపాలు మాత్రమే చేతికి అందుతుందని అలాంటి పంటకు సరైన ధర అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.రైతులు పండించే పంటకు గ్రేడింగ్ చేసేందుకు రైతులతో సమావేశాలు నిర్వహించి వారిని సంఘటితం చేసి ఎఫ్ఈఓ లను ఏర్పాటు చేయాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.పులివెందుల మార్కెట్ యార్డ్ నందు ఇప్పటివరకు గ్రేడింగ్ చేయకపోవడం... ఇతర జిల్లాలలో మరియు ఇతర రాష్ట్రాలలో చీని పంట ధరలను ప్రదర్శించక పోవడం, కంప్యూటరైజ్ చేయక పోవడం, సంబంధిత అంశాలకు సంబంధించి మార్కెట్ అధికారులపై జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.హమాలీలకు ఎంత ఖర్చవుతుంది? రైతులకు నగదు ను ఆన్లైన్ ద్వారా, క్యాష్ రూపంలో అందిస్తున్నారా? పారదర్శకత రాకపోతే బయట నుండి ట్రేడర్లు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయి.. కమిషన్ ఏజెంట్లు నియమ నిబంధనలకు లోబడి పని చేయాలే కానీ సొంత వ్యాపారం అనుకొని చేస్తే సహించేది లేదు... మార్కెటింగ్ శాఖకు సంబంధించి సెక్రటరీ ఏం పని చేస్తున్నాడు? పనిచేయకపోతే జీతం కట్ చేస్తాం.. ఎవరి పని వారు బాధ్యతగా నిర్వర్తించాలి... అంటూ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మార్కెటింగ్ అధికారులతో మాట్లాడుతూ ఘాటుగా స్పందించారు.పులివెందుల మార్కెట్ యార్డ్ అతి పెద్ద మార్కెట్



యార్డ్ అని ఈ నెల నుండి ఈ మార్కెట్ నందు ఈ – నామ్ వ్యవస్థను తీసుకొని వచ్చి ఆన్లైన్ ద్వారా వ్యాపారం జరిగేలా మరియు ఇతర జిల్లాలు ఇతర రాష్ట్రాలలో చీనీ పంట ధరలను డిజిటల్ సైన్ బోర్డుల ద్వారా ప్రదర్శించేలా వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వంద శాతం గ్రేడింగ్ చేయడం ద్వారా నాణ్యమైన పంటకు మెరుగైన ధర అందేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయనన్నారు .పారదర్శకతతో వ్యాపారం చేయడం ద్వారా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి ట్రేడర్లు వచ్చి కొనుగోలు చేసేందుకు ఎక్కువ ఆసక్తి చూపుతారన్నారు. ఈ దిశగా మార్కెటింగ్ శాఖ పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు ప్రధానంగా రైతులను సంఘటితం చేసేందుకు వ్యవసాయ సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు.. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ జెడి రామాంజనేయులు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్రబాబు, పులివెందుల ఆర్డీఓ చిన్నయ్య, మార్కెటింగ్ శాఖ డిడి లావణ్య,ఏడి ఆజాద్ సంబంధితశాఖల అధికారులు, రైతులు,కమిషన్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి చెన్నూరులో శ్రావణ మాస మహోత్సవాలు

● ముస్తాబైన ఆంజనేయస్వామి ● ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయాలు



**చెన్నూరు జూలై 25 :-** ఈనెల 26వ తేదీ మొదటి శనివారంతో శ్రావణమాస మహోత్సవాలు ప్రారంభం కానన్నాయి. వచ్చేనెల ఆగస్టు 23వ తేదీ ఐదవ శనివారంతో శ్రావణమాసం ఉత్సవాలు ముగుస్తాయి. ఇందులో భాగంగామండల కేంద్రమైన చెన్నూరు బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఉత్సవాలకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. చెన్నూరు ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామి. వెంకటేశ్వర స్వామి శ్రావణమాసం ఉత్సవాలు చేసేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. చెన్నూరు సమీపంలో బుడ్డాయిపల్లి గ్రామం వద్ద వెలసిన ఆంజనేయ స్వామి ఉత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. చెన్నూరు పెన్నా నది ఒడ్డున ఆంజనేయ పురం గ్రామంలో వెలసిన ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో ఉత్సవ ఏర్పాటు చేశారు. చెన్నూరు మండలం రామనపల్లి కనపర్తి గ్రామాల్లో వెలసిన ఆంజనేయ స్వామి ఆలయాల్లో శ్రావణ్ మాస ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

# రేడియో టేషన్ ప్రక్కన వెలసిన శ్రీ అభయంజనేయ స్వామి శ్రావణమాస ఉత్సవాలు




**కడప, జులై, 25 :-** యోగివేమన విశ్వ విద్యాలయం సమీపంలో చింతకొమ్మదిన్నె మండలం పులివెందుల కడప రహదారి ప్రక్కన (రేడియో టేషన్) శివాజీ నగర్ గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి శ్రావణమాస ఉత్సవములు26 శనివారం ఉదయం నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందు కోసం ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మొదటి శ్రావణ శనివారం పురస్కరించుకొని మూలవిరాట్ స్వామివారికి ప్రత్యేక అభిషేకము ఆకు పూజ పూల అలంకరణ నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు దాతల సహాయంతో అన్నసంతర్పణ నిర్వహిస్తున్నారు. వచ్చే నెల రెండవ తేదీ 9వ తేదీ 16వ తేదీన 23వ తేదీన శ్రావణ శనివారాలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 23వ తేదీ చివరి శనివారం ఆంజనేయ స్వామిని గ్రామోత్సవం నిర్వహిస్తారు. 5 వారాలు పాటు దాతలు సహాయంతో అన్న సంతర్పణ నిర్వహిస్తున్నారు.

# డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండండి: తాసిల్దారు వెంకటేశ్వర్లు



**రామాపురం జులై 25:-** నిత్యావసర సరుకులు పంపిణీలో డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని రామాపురం తాసిల్దారు వెంకటేశ్వర్లు అన్నారు ఆయన శుక్రవారం జరిగిన మండల డీలర్ల సమావేశంలో మాట్లాడుతూ 26 తారీకు నుండి 65 సంవత్సరంల పైబడిన వారికి వారి ఇంటి వద్దకే రేషన్ సరుకులు సరఫరా చేయాలని కోరారు మరియు పర్మిట్ డీలర్లు ఆతరేషన్ కు అప్లై చేసుకోవాలని సూచనలు ఇచ్చారు డీలర్లు ఒకటవ తారీకు నుండి ఏడవ తారీకు వరకు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు రేషన్ ఇవ్వవలెనని ఆదేశించారు మరియు ఒకటో తారీకు నుండి ఏడో తారీఖు వరకు ఈ పాస్ మిషన్ ఆన్ లోనే ఉండాలని సూచించారు డీలర్లు ఎక్కడ కన్నా వెళ్లాలంటే ఒకటో తారీకు నుండి ఏడో తారీఖు వరకు తాసిల్దార్ పర్మిషన్ తీసుకోవాలని చెప్పారు డీలర్లు రేషన్ గోడౌన్ దగ్గరకు వెళ్లి తూకాలు సరిచూసుకొని సరుకుతెచ్చిన వెంటనే ఫింగర్ వేసి స్టాకులు డౌన్లోడ్ చేసుకోవలెననీ సూచించారుఈ సమావేశంలోఎన్ఫోర్స్మెంట్ తాసిల్దార్ వెంకటరెడ్డి డిప్యూటీ తాసిల్దార్ కృపావతి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సమద్ ఖాన్. మరియు మండల డీలర్లు పాల్గొన్నారు

# మాతా హుహునా సత్తి ఉత్సవాలకు కర్ణాటకకు తరలిన బంజారాలు



**ఉరవకొండ జులై 25:-** కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరు సమీపంలోని మైసూరు అంబన రోడ్డు గ్రామమునందు 26 27 తేదీలలో అత్యంత వైభవంగా నిర్వహించుచున్న బంజారా ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఆహ్వానందినట్లు బంజారా సంఘం ప్రతినిధి ధర్మ రచన కమిటీ కన్వీనర్ ఎస్ కే సుబ్రహ్మణ్యం నాయక్ తెలియజేశారు శుక్రవారం స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం మాత హు హునా సత్తి ఉత్సవాలకు ఆహ్వానం రావడం సంతోషకరమని పేర్కొన్నారు బంజారా సంస్కృతి సాంప్రదాయాలు కనుమరుగు కాకుండా సింధూ నాగరికత నుంచి నేటి ఆధునిక యుగములో కూడా ఆదర్శవంతమైన సంస్కృతి బంజారాలదని బంజారా లు జరుపుకునే ఉత్సవాలు పండుగలు శుభకార్యాలు లలో ఎంతో భావం ఆదర్శవంతమైన నీతి దాగి ఉందని తెలిపారు తండా నుంచి ముఖ్యులు ప్రముఖులు ప్రత్యేక వాహనంలో కర్ణాటక కు బయలుదేరి కార్యక్రమానికి హాజరవుతున్నామని పేర్కొన్నారు

# రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను పక్కా ఏర్పాట్లు చేయండి

● అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




**జమ్మలమడుగు జూలై 25 :-** ఆగస్టు 1న జమ్మలమడుగు నియోజకవర్గంలో పర్యటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో.. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై.. జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, తెదేపా పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ ఇంచార్జి భూపేష్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పేదలకు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 1వ తేదీన.. జమ్మలమడుగు నియోజకవర్గ కేంద్రానికి రానున్నారన్నారు. అందులో భాగంగా పెన్షన్ లబ్ధిదారుల కుటుంబాల ఇళ్ళవద్దకు వెళ్లి పెన్షన్లను పంపిణీ చేస్తారన్నారు. పెన్షన్ దారుల కుటుంబ ఆర్థిక స్థితిగతులపై ఇంటరాక్షన్ ఉంటుందన్నారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. కాగా ముఖ్యమంత్రి పాల్గొనే అన్ని కార్యక్రమాలకు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పాటించేలా సంబందిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్దంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా విధులు కేటాయించిన అధికారులందరూ.. ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పక పాటించాలన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భద్రతా, పార్కింగ్ అంశాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రధానంగా విద్యుత్, రహదారులు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశు ధ్యం, ఏర్పాట్లతో పాటు పోలీసు, ఫైర్, ఏమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ ను కూడా అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్, గ్రీవిన్స్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. ఈ మేరకు విధులు కేటాయించిన అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక బద్దంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో.. కడప నగర కమీషనర్ మనోజ్ రెడ్డి, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య, జిల్లాన్ఫిరే అధికారి ధర్మా రావు, మెప్మా, డీఆర్డీఏ, డ్వామా పీడీలు కిరణ్ కుమార్, రాజ్యలక్ష్మి, అదిశేషారెడ్డి, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, పోలీసు, ఫైర్ ఆఫీసర్ ధర్మా రావ్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చావు నా దాకా వస్తే.. లోకేష్‌కు నిద్రలేని రాత్రులే

● భయపెడితే భయపడి పోతామా
● మీ భాష ఎలా ఉంటుందో నా భాష కూడా అలానే ఉంటుంది ● పదవి కోసం ఎంపిపిని చంపింది బిటెక్ రవి కాదా..! ● మంత్రి లోకేష్, ఎమ్మెల్సీ బీటెక్ రవి పై నిప్పులు చెరిగిన వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వి. సతీష్ కుమార్ రెడ్డి




**కడవ జులై 25 :-** చావు నా దాకా వస్తే లోకేష్ నిద్రలేని రాత్రులు గడపాల్సి ' వస్తుందని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి - తీవ్రంగా హెచ్చరించారు. వైసిపి - కార్యాల యంలో ఈరోజు మాజీ ఉ ప ముఖ్యమంత్రి ఎస్.బి అంజద్ " భాష, నగర మేయర్ కే. సురేష్ బాబు - లతో కలిసి ఆయన వైసిపి కార్యా లయంలో విలేకరుల సమావే శంలో మాట్లాడారు. కూటమి ప్రభు త్వం వైఫల్యాలు, అమలుకు నోచుకోని సూపర్ సిక్స్ పథకాల గురించి మాట్లాడుతూనే మంత్రి లోకేష్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంత్రి లోకేష్ రెచ్చగొట్టడం వలనే టిడిపి జిల్లా - అధ్యక్షుడు ఆర్. శ్రీనివాసరెడ్డి, - ఎమ్మెల్సీ బీటెక్ రవి తనను భయపెట్టే - ప్రయత్నం చేస్తున్నారని, వారు 5 భయపెడితే భయపడి పోతామా అని - ప్రశ్నించారు. దొంగలు పడిన నెలకు కుక్కలు మొరిగినట్లు తానేదో చంద్ర బాబు నాయుడు,లోకేష్ పై విమర్శలు చేశానని వారు చెప్పడం, చట్టపరంగా - చర్యలు తీసుకోవడమే కాకుండా తీవ్ర పరిణామాలు ఉంటాయని, - మానసికంగా దాడులు చేస్తామని హెచ్చరించడం శోచనీయమన్నారు. ఆ తీవ్ర - పరిణామాలు ఏంటో చెప్పాలన్నారు. మీ భాష ఎలా ఉంటుందో నా భాష కూడా అలానే ఉంటుందని, చావు నా దాకా వస్తే లోకేష్ నిద్రలేని రాత్రులుగడపాల్సి వస్తుందని గట్టిగా హెచ్చరించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం తప్పా అని ప్రశ్నించారు. అధికారం ఉంది కదా అని ఏదైనా చేస్తే భవిష్యత్తులో ఎవరూ తప్పించుకోలేరన్నారు. మండల పరిషత్ అధ్యక్ష పదవి కోసం సింహాద్రిపురం ఎంపీపీ రామలింగారెడ్డిని చంపింది బీటెక్ రవి కాదా అని ప్రశ్నించారు. ఈరోజు ఆయన ప్రాణాన్ని తీసుకొస్తావా అని నిలదీశారు. తనకు, శ్రీనివాస్ రెడ్డి, బీటెక్ రవి మధ్య ఎటువంటి విభేదాలు లేవని లోకేష్ రెచ్చగొట్టడం వలనే వారు ఇలా మాట్లాడుతున్నారన్నారు. తాను ఏ పార్టీలో ఉన్నా కూడా ఎవరితో క ఎవరి పట్ల కూడా అసభ్యకరంగా మాట్లాడలేదన్నారు. తాను ఆనాడు టిడిపిలో, నేడు వైసీపీలో ఉన్నా కూడా క్రమశిక్షణ గల సైనికుడుగానే పనిచేశానని, చంద్రబాబు విధానాలు నచ్చకే పార్టీ నుంచి బయటకు వచ్చానన్నారు. ఈ పత్రిక సమావేశంలో డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి, ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ పులి సునీల్ కుమార్, రైతు నాయకుడు సంభటూరు ప్రసాద్ రెడ్డి, యానాదయ్య వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కే.ఈ.కృష్ణమూర్తి ఆశయం 68 చెరువుల నీళ్లు నింపడం





**పత్తికొండ, లక్కసాగరం జూలై 25:-** 68 చెరువులకు నీళ్లు నింపడమే నాటి మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి దయంగా పెట్టుకుంటే ఆ కల నేటికి సహాకారమైందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీవాసం శెట్టి సుభాష్ అన్నారు. శుక్రవారం కర్నూలు జిల్లా నంద్యాల జిల్లా సరిహద్దుల్లో ఉన్న లక్క సాగరం వద్ద చెరువులకు నీళ్లు నింపే కార్యక్రమానికి మంత్రి జల హారతి ఇచ్చి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డోన్,పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాలను సస్యశ్యామలం చేయడం కోసం ఏర్పాటుచేసిన ఈ మహా భగీరథ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది అన్నారు. ఈరోజు రాయలసీమను సస్య శ్యామలం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని కార్మిక శాఖ మంత్రి శ్రీవాసం శెట్టి సుభాష్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లా క్రిష్ణగిరి మండలం లక్క సాగరం గ్రామం వద్ద పత్తికొండ, డోన్ నియోజకవర్గం పరిధిలోని 68 చెరువులకు హంద్రీనీవా నుండి మోటర్లు ఆన్ చేసి కార్మిక శాఖ మంత్రి శ్రీ వాసంశెట్టి శ్రీనివాస్ ,నీళ్లు వదిలారు. ఎమ్మెల్యేలు కేఈ శ్యామ్ కుమార్, కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి . ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ మాజీ ఉప ముఖ్యమంత్రి కే ఈ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో 2018, 19 లో పత్తికొండ, ఆలూరు, డోన్ కి సంబంధించిన 68 చెరువులు నింపే కార్యక్రమంలో 280 కోట్ల నిధులు ఉపయోగించి 2013, 14లో 70% పనులు పూర్తి చేయడం జరిగింది అన్నారు.వైసిపి ప్రభుత్వం చేతకాని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ, ఎలా అవినీతి చేయాలి, ఎలా దోచుకోవాలి, ఎలా దాచుకోవాలి అనేదే తప్ప రైతుల గురించి ఆలోచించి చిత్తశుద్ధితో పనిచేయని చేతకాని ప్రభుత్వం అని అన్నారు. పత్తికొండ నియోజ కవర్గంలో 15 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీలు సంవత్సరం కాలంలోనే నిర్మించారు.ఎస్సీ హాస్టల్ ఆధునికరణ కోసం మూడున్నర కోట్లు ఖర్చుతో నిర్మాణం. గత వైసిపి సైకో పాలన ఏదైతే ఉందో అమ్మ ఒడి బటన్ నొక్కి అర్హులందరికీ పడకుండా కొంతమందికే పడేది, ఈ ప్రభుత్వం సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది అర్హులు ఉంటే అంతమందికి అందజేశాం. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తామని తెలిపారు. టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూడేరు కేజీబీవి పాఠశాలలో కోతుల బెడద

● భయాందోళనల్లో విద్యార్థులు ● కంచె ఏర్పాటు చేయాలని వై.సీ.పీ విద్యార్థి సంఘం డిమాండ్




**ఉరవకొండ జులై 25:** - కూడేరు మండలంలోని కేజీబీవీ పాఠశాలలో విపరీతమైన కోతుల బెడద ఉంది. కోతులు పాఠశాల సమయంలో తరగతి గదుల్లోకి ప్రవేశించటంతో విద్యార్థుల్లో బోధన సమయంలో ఆందోళనకు గురికావాల్సి వస్తోంది. ఉపాధ్యాయులు కోతులకు పాఠాలు బోధించాల్సిన దుస్థితి ఏర్పడింది. జిల్లా విద్యాధికారులు స్పందించి కేజీబీవీ పాఠశాల చుట్టూ కంచె ఏర్పాటు చేసి కోతులు ప్రవేశించకుండా నిరోధించే దిశగా చర్యలు చేపట్టాలని వైసీపీ విద్యార్థి సంఘం నేతలు డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకుంటే తాము ఆందోళన చేపడుతామని వైసీపీ విద్యార్థి సంఘం నేతలు జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథరెడ్డి, జిల్లా కార్యదర్శి నిశాంత్ రెడ్డి నగర అధ్యక్షుడు కైలాస్ తదితరులు హెచ్చరించారు.

తెలంగాణ తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం



# వయోజనులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

- జాయింట్ కలెక్టర్ అదితి సింగ్
- ఉల్లాస్ పథకం పై జేసీ అదితి సింగ్ అధ్యక్షతన జిల్లాస్థాయి కన్వర్జన్స్ సమావేశం

**కడప జులై 25:-** నిరక్షరాస్యులైన వయోజనులం దరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం లో భాగంగా ఉల్లాస్ పథకాన్ని రూపొందించినట్లు జేసీ అదితి సింగ్ పేర్కొన్నారు.శుక్రవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో అడల్ట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో అండర్‌స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ ఉల్లాస్ పథకం పై జేసీ అదితి సింగ్ అధ్యక్షతన జిల్లాస్థాయి కన్వర్జేన్స్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో జేసీ అదితి సింగ్ మాట్లాడుతూ... దేశంలో 2029 సంవత్సరం నాటికి 100%అక్షరాస్యతను సాధించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఉల్లాస్ పథకాన్ని అమలు చేస్తున్నాయని అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అక్షర ఆంధ్ర పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు.15- 59 సం. మధ్య వయసు ఉండి చదువు ఆపేసిన లేదా చదువుకొని పెద్దలను గుర్తించి అక్షరాస్యతను అందించి వారికి ప్రాథమిక విద్య, డిజిటల్ విద్య, మరియు ఆర్థిక విద్యను వాలంటీర్ టీచర్ ద్వారా అందించడమే ఉల్లాస్ పథక లక్ష్యమని తెలిపారు. గత 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 23,170 మంది నిరక్షరాస్యులను లక్ష్యంగా నిర్దేశించుకోగా అందులో 87% ఉత్తీర్ణత సాధించామన్నారు. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ, అర్బన్ ప్రాంతాలలోని నిరక్షరాస్యులను గుర్తించడానికి రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల మందిని లక్ష్యంగా పెట్టుకోగా జిల్లాలో మొత్తం 1,01465 మంది నిరక్షరాస్యులను గుర్తించడానికి లక్ష్యంగా



పెట్టుకున్నామని తెలిపారు. ఇందులో డిఆర్డిఏ నుంచి 69,332 మంది మహిళలు, ఉపాధి హామీ కూలీల నుంచి 12,892 మంది పురుషులు, అర్బన్ లో మెప్మా నుంచి మహిళలు, పురుషులు కలిపి 19241 మందిని లక్ష్యంగా గుర్తించామని వారిపై దృష్టి సారించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు.ఈనెల జులై 25 నుంచి ఆగస్టు 2 వరకు డిఆర్డిఏ క్లస్టర్ కోఆర్డినేటర్, మెప్మా ఆర్పీలు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది,విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో నిరక్షరాస్యుల సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. డి ఆర్ డి ఏ, జిల్లా విద్యాశాఖ, ఎన్ ఆర్ ఈ జి ఎస్, మెప్మా,ఐసిడిఎస్, గ్రామీణ, వార్డు సచివాలయ సిబ్బంది, సమన్వయ సహకారంతో పనిచేయాలని సూచించారు.ఈ పథకం ద్వారా గుర్తించబడిన నిరక్షరాస్యులను వచ్చేనెల ఆగస్టు 7వ తేదీ నుంచి ఫిబ్రవరి నెల వరకు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం, జీవన నైపుణ్యాలు, వృత్తి నైపుణ్యాలు, ప్రాథమిక విద్య,నిరంతర విద్య వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేకంగా ఆర్థిక,డిజిటల్, క్రియాత్మక అక్షరాస్యతకు సంబంధించిన అంశాలపై టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వీడియోల ద్వారా శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు.శిక్షణా తరగతులు ఎంపిక చేసిన అంగన్వాడీ కేంద్రాలు, ప్రైమరీ పాఠశాలలలు, కమ్యూనిటీ కేంద్రాలలో ఆరు నెలల పాటు సాయంత్రం వేళల్లో నిర్వహించబడతాయని తెలిపారు.శిక్షణా తరగతులు పూర్తి చేసుకున్న వారికి వచ్చే సంవత్సరం మార్చి నెలలో అసెస్మెంట్ టెస్ట్ నిర్వహించి అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ ద్వారా సర్టిఫికెట్స్ లు అందజేస్తామని తెలిపారు.అలాగే ఎంపీడీవోలు ఎంఈవోలు, మున్సిపల్ కమిషనర్, సిటీ మిషన్ మేనేజర్స్, మరియు అడల్ట్ ఎడ్యుకేషన్ సిబ్బంది కి ఈ నెల 29వ తేదీన జిల్లా స్థాయి ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను, ఆగస్టు మొదటి వారంలో వాలంటీర్స్ టీచర్స్ విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్, క్లస్టర్ కోఆర్డినేటర్స్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, కమ్యూనిటీ ఆర్గనైజర్స్, విలేజ్ వార్డ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లకు మండల స్థాయి ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను నిర్వహిస్తామని తెలిపారు. ఈ పథకానికి సంబంధించి జిల్లా స్థాయి కమిటీలో చైర్మన్ గా జిల్లా కలెక్టర్ వ్యవహరించనున్నారని, మెంబర్ కన్వీనర్ గా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్, సభ్యులుగా జెడ్పి సీఈవో,డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్,ఉమెన్ వెల్ఫేర్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్,డిపిఓ, డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, డి పి ఆర్ ఓ, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారులు ఉంటారని తెలిపారు. అలాగే మండల స్థాయిలో ఎంపీడీవోలు, మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమిషనర్లు చైర్మన్లుగా ఇతర సభ్యులు ఉంటారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి ఎం .వి సుబ్బారెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, డిఆర్డిఏ, డీఈఓ, జి ఎస్ డబ్ల్యూ ఎస్, డ్వామా, జిల్లా పరిషత్, మెప్మా,జిల్లా పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన పోతు గుంట



**రాజంపేట జూలై 25:-** రాజంపేట మండలం పులపుత్తూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి పోదుగుంట రమేష్ నాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో ఉన్న రిజిస్టర్ ను పరిశీలించి పిల్లల పేర్లను పిలుస్తూ హాజరైన వారి సంఖ్యను తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్త ఇంద్రావనితో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి అమలవుతున్న పథకాలన్నీ సక్రమంగా అందుతున్నాయా? మెనూ ఏ విధంగా అమలు చేస్తున్నారు? వారంలో ఎన్ని రోజులు పిల్లలకు కోడి గుడ్డును అందిస్తున్నారని, గర్భవతులకు బాలింతలకు పౌష్టిక ఆహారాన్ని సరఫరా చేస్తున్నారా లేదా అని ఆయా నాగమణిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పట్టు పోగుల ఆదినారాయణ, మండల అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, రమణ, శివ తదితరులు పాల్గొన్నారు.

## మార్గదర్శకులు ముందుకు వస్తేనే గ్రామాల అభివృద్ధి: ఎంపీడీవో వరప్రసాద్



**రాజంపేట జూలై 25:-** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఫోర్ పథకానికి ప్రతి గ్రామపంచాయతీలో మార్గదర్శకులు ముందుకు వచ్చి పేద కుటుంబాలను దత్తతకు తీసుకుని వారిని అన్ని రంగాల్లో రంగాల్లో తీర్చిదిద్దినప్పుడే గ్రామాల్లో పేదరికం నిర్మూల ఇంచడమే కాకుండా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతాయని ఎంపీడీవో వరప్రసాద్ తెలిపారు. తాళ్లపాక సచివాలయంలో పీ-4 గ్రామసభ నిర్వహించి బంగార కుటుంబాలను, మార్గదర్శకులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా 32 32 బంగారు కుటుంబాలను ఐదు మంది మార్గదర్శకులను ఎంపీ కు చేశారు. అనంతరం బంగారు కుటుంబాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆగస్టు 15 నాటికి అన్ని గ్రామ పంచాయతీల్లో బంగారు కుటుంబాలను మార్గదర్శకులను ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ ఏవో బాల మునిస్వామి, గ్రామ సర్పంచ్ గౌరీశంకర్, మాజీ సర్పంచ్ బ్రహ్మయ్య తనయుడు ఉద్దండం సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి చలపతి, ధీరజ్, తాళ్లపాక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల మార్కెట్ యార్డ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

**పులివెందుల, జూలై 25:-** రైతులు తాము పండించిన ఉత్పత్తులను మరింత మెరుగైన ధరలకు విక్రయించేందుకు ఈ - నామ్ (జాతీయ వ్యవసాయ మార్కెట్) వ్యవస్థలో అవకాశం ఉంటుందని ఈ దిశగా పులి వెందుల మార్కెట్ యార్డ్ లో ఈ నెలలోనే ఈ-నామ్ వ్యవస్థను తీసుకువస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా పులివెందుల మార్కెట్ యార్డ్ ను ఆకస్మిక తనిఖీ చేసి చీనీ రైతులతో ఈ పంటకు అందుతున్న ధరలు, మార్కెట్ లో ఎదుర్కొంటున్న సమస్యలు, సంబంధిత అంశాలపై రైతులతో చర్చించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించే చీని పంట సంవత్సరంలో రెండు దపాలు మాత్రమే చేతికి అందుతుందని అలాంటి పంటకు సరైన ధర అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.రైతులు పండించే పంటకు గ్రేడింగ్ చేసేందుకు రైతులతో సమావేశాలు నిర్వహించి వారిని సంఘటితం చేసి ఎఫ్ఈఓ లను ఏర్పాటు చేయాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.పులివెందుల మార్కెట్ యార్డ్ నందు ఇప్పటివరకు గ్రేడింగ్ చేయకపోవడం... ఇతర జిల్లాలలో మరియు ఇతర రాష్ట్రాలలో చీని పంట ధరలను ప్రదర్శించక పోవడం, కంప్యూటరైజ్ చేయక పోవడం, సంబంధిత అంశాలకు



సంబంధించి మార్కెట్ అధికారులపై జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.హమాలీలకు ఎంత ఖర్చవుతుంది? రైతులకు నగదు ను ఆన్లైన్ ద్వారా, క్యాష్ రూపంలో అందిస్తున్నారా? పారదర్శకత రాకపోతే బయట నుండి ట్రేడర్లు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయి.. కమిషన్ ఏజెంట్లు నియమ నిబంధనలకు లోబడి పని చేయాలే కానీ సొంత వ్యాపారం అనుకొని చేస్తే సహించేది లేదు... మార్కెటింగ్ శాఖకు సంబంధించి సెక్రటరీ ఏం పని చేస్తున్నాడు? పనిచేయకపోతే జీతం కట్ చేస్తాం.. ఎవరి పని వారు బాధ్యతగా నిర్వర్తించాలి... అంటూ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మార్కెటింగ్ అధికారులతో మాట్లాడుతూ ఘాటుగా స్పందించారు.పులివెందుల మార్కెట్ యార్డ్ అతి పెద్ద మార్కెట్ యార్డ్ అని ఈ నెల నుండి ఈ మార్కెట్ నందు ఈ - నామ్ వ్యవస్థను తీసుకొని వచ్చి ఆన్లైన్ ద్వారా వ్యాపారం జరిగేలా మరియు ఇతర జిల్లాలు ఇతర రాష్ట్రాలలో చీనీ పంట ధరలను డిజిటల్ సైన్ బోర్డుల ద్వారా ప్రదర్శించేలా వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వంద శాతం గ్రేడింగ్ చేయడం ద్వారా నాణ్యమైన పంటకు మెరుగైన ధర అందేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయనన్నారు .పారదర్శకతతో వ్యాపారం చేయడం ద్వారా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి ట్రేడర్లు వచ్చి కొనుగోలు చేసేందుకు ఎక్కువ ఆసక్తి చూపుతారన్నారు. ఈ దిశగా మార్కెటింగ్ శాఖ పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు ప్రధానంగా రైతులను సంఘటితం చేసేందుకు వ్యవసాయ సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు.. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ జెడి రామాంజనేయులు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్రబాబు, పులివెందుల ఆర్డీఓ చిన్నయ్య, మార్కెటింగ్ శాఖ డిడి లావణ్య,ఏడి ఆజాద్ సంబంధితశాఖల అధికారులు, రైతులు,కమిషన్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటీకి ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఉన్నిగొర్ల మంజులత



**ప్యాపిలి, జూలై 25:-** ప్యాపిలి మండలంలోని జలదుర్గం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఇటీవలే పదవ తరగతిలో 568 మార్కులతో ఉత్తీర్ణత సాధించిన ఉన్నిగొర్ల రామాంజనేయులు కుమార్తె ఉన్నిగొర్ల మంజులత ఒంగోలు త్రిబుల్ ఐటీ కళాశాలకు ఎంపిక అయిన సందర్భంగా మండల విద్యాధికారి వెంకటేష్ నాయక్ పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిని అభినందించారు.

# వైసిపి నాయకుల కోసం నా ప్రాణాలైనా ఇస్తా...

**ప్రొద్దుటూరు జూలై 25:-** వైసిపి నాయకుల కోసం నా ప్రాణాలైనా ఇస్తానని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కొర్రపాడు రోడ్డులోని టిఎస్ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన బాబు ష్యూరిటి మోసం గ్యారెంటీ మండల స్థాయి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలతో పాటు మరిన్ని హామీలు ప్రజలకు ఇచ్చి గద్దెనెక్కారన్నారు. వాటితో జగన్ పాలనకు, చంద్రబాబు పాలనకు వ్యత్యాసాన్ని ప్రజలకు తెలపాలని సూచించారు. 13 నెలల పాలనలో చంద్రబాబు సూపర్ సిక్స్ అమలులో విఫలమయ్యారని ఫించన్ల పెంపు, తల్లికి వందనం, 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు అరకొరగా అందించడం తప్పా అన్నదాత సుఖీభవ, నిరుద్యోగ భృతి, మహాశక్తి, 50 ఏండ్లు నిండిన వారికి పింఛన్లు, మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం జిల్లా పరిధి13 నెలల్లో కొత్త పెన్షన్లను మంజూరు ఊసే లేదని విమర్శించారు. మహిళలకు




ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం జిల్లా పరిధి వరకు పరిమితం చేశారని దుయ్యబట్టారు. కానీ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మాత్రం గత ఏడాది జులై నుండే ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తామని బాండ్లు రాసిచ్చి ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. ప్రశ్నించే ప్రతిపక్షాలను ఇక్కట్లకు గురిచేయడం, అక్రమ కేసులు బనాయిస్తూ అణచి వేయాలని చూడటం దారుణమన్నారు. ఇటీవల కడప జిల్లా టిడిపి నాయకులతో చంద్రబాబు, జిల్లా ఇంచార్జ్ మంత్రి సవిత ప్రశ్నించే తనపై, వేంపల్లె సతీష్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయించి తమ నోరు నొక్కే యత్నం చేస్తున్నారని, అలా తన పేరు రావడం గర్వకారణమని, తనపై అక్రమ కేసులు నమోదు చేస్తే రెట్టింపు పోరాట పటిమతో పని చేస్తామన్నారు. తాను తన ఎమ్మెల్యే ఎన్నికల కన్నా స్థానిక సంస్థల ఎన్నికలే ప్రతిష్టాత్మకంగా తీసుకున్నానని, ఈ ఎన్నికలలో నియోజకవర్గం లో అన్ని స్థానాలు వైసీపీ నే గెలిచేలా శ్రేణులు కృషి చేయాలని సూచించారు. సమిష్టి కృషి, ఐకమత్యంతో అక్రమ కేసులు తిప్పికొట్టి జగన్ ను గెలిపించాలని తెలపారు. భవిష్యత్తులో అధికారం తమదే అని, తాను మంత్రి అవుతానని వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు నాగేంద్ర రెడ్డి, ఎంపిపి శేఖర్ యాదవ్, వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి: చమర్తి జగన్మోహన్ రాజు

**రాజంపేట జూలై 25:-** కూటమి ప్రభుత్వం లోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు సమర్థి జగన్ మోహన్ రాజు తెలిపారు. మండలంలోని శేషమాంబ పురం గ్రామ పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వంలో అమలవుతున్న పథకాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం పింఛను రేషన్ బియ్యం సక్రమంగా అందుతున్నాయా లేవా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందిస్తున్నారని మహిళలందరూ చక్కగా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ



గ్రామానికి నీటి సౌకర్యం సక్రమంగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వెంటనే చేయరు నదిలో ఒక బోరు వేసి తమ గ్రామానికి మంచినీరు అందించాలని , అదేవిధంగా నూతనంగా రహదారిని నిర్మించాలని జగన్మోహన్ రాజుకు మొరపెట్టుకున్నారు. స్పందించిన జగన్ మోహన్ రాజు వెంటనే ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఫోన్ చేసి మంచినీటి బోరుకు ఈ రోజే ఎస్టిమేట్లు వేసి తమకు నివేదికను అందజేయాలని సూచించారు. క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు,శేషమాంబపురం పంచాయతీలోని టిడిపి నాయకులు పసుపులేటి చంద్రశేఖర్, మధు, భీమరాజు, దొరబాబు, మాజీ సర్పంచ్ వెంకట రామరాజు తదితర నాయకులు గ్రామంలోని యువకులు మహిళలు పాల్గొన్నారు.

# నాటుసారా రహిత జిల్లాగా వైఎస్సార్ కడప

## ప్రకటించిన జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

**కడప జులై 25 :-** వైయస్సార్ కడప జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రకటించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని బిసి హాలులో.. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అద్వర్యంలో... నాటుసారా నిర్మూలనా కార్యక్రమం "నవోదయం 2.0" పై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాటుసారా రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా.. నాటుసారాను నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా.. క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేశారన్నారు.జిల్లాలో నాటు సారా తయారీ పూర్తిగా నిర్మూలించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులకు ఆమె అభినందనలు తెలియజేశారు.నాటు సారా రహిత జిల్లాగా మారడం ఎంతో సంతోషంగా ఉందని భవిష్యత్తులో జిల్లాలో ఎక్కడా నాటుసారా తయారీ, అమ్మకాలు గానీ, ఎటువంటి కేసులు గానీ నమోదు కాకుండా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని స్పష్టం చేశారు.జిల్లాలో సారా వృత్తిలో ఉన్న వారిని గుర్తించి



ప్రత్యామ్నాయ ఉపాధి ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు.ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ....జిల్లాలో ఐడి లిక్కర్ (అక్రమ స్వేదన మద్యం) పీడిత గ్రామాల జాబితాను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించడం జరిగిందని, ఏ కేటగిరీలో 1 గ్రామం, బి కేటగిరిలో 8 గ్రామాలు, సి కేటగిరిలో 1 గ్రామాన్ని గుర్తించడం జరిగిందన్నారు. గుర్తించిన 10 గ్రామాల్లోని 36 మంది ఐడి లిక్కర్ తయారీ దారులను.. ఆ వృత్తి నుండి వారి కుటుంబాలను దూరం చేసి.. సమాజంలో గౌరవప్రదమైన ఉపాధి మార్గాలను వారికి కల్పించేలా ప్రభుత్వం కల్పించిన సంబందిత రాయితీలను, పథకాలను అందించి ఆ10 గ్రామాల్లో నాటు సారాను నిర్మూలించామన్నారు.అలాగే జిల్లాలో 18 గంజాయి కేసుల్లో 62 మంది అరెస్టు చేసి 29 కేజీల గంజాయిని పట్టుకున్నామని తెలిపారు. అలాగే వారికి సంబంధించిన 17 వెహికల్స్ సీజ్ చేశామని తెలిపారు.జిల్లాలో ఎక్కడైనా నాటుసారా, అక్రమ మద్యం, గంజాయి సరఫరా వంటి సమాచారం తెలిస్తే.. టోల్ ఫ్రీ నెం : 14405 కాల్ చేసి తెలియజేసి జిల్లాను నాటుసారా రహితంగా మార్చడంలో తమ వంతు భాగస్వాములు కావాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.అనంతరం నాటు సారా రహిత జిల్లా పోస్టర్ ను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులతో కలిసి జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ఆవిష్కరించారుఈ సమావేశంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్, డిఇఓ శంషూద్దీన్, సోషల్ సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి,పోలీస్,అటవీ, ఎక్సైజ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కలచట్లలో నాబార్డు సేవలు భేష్

## • ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి

**ప్యాపిలి, జులై 25 :**మండల పరిధిలోని కలచట్ల గ్రామంలో శుక్రవారం నాబార్డ్ ఆధ్వర్యంలో కోటి ఏనభై లక్షల రూపాయలతో నాబార్డ్ సంస్థ గ్రామంలో అబివృద్ధి పనులు నిర్వహిస్తున్నది, అందులో భాగంగా డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి తాను ఇచ్చిన మాట ప్రకారం బోర్ వేయించడం జరిగింది. ఆర్వో వాటర్ ప్లాంట్ కొరకు నాబార్డ్ వారు మూడు లక్షల రూపాయలతో 1000 లీటర్ల సామర్థ్యంతో ఆర్వో వాటర్ ప్లాంట్ ను నిర్మించడం జరిగింది. ఎమ్మెల్యే కోట్ల, నాబార్డ్ ఏజీఎం కేడియం. కార్తీక్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి కలచట్ల గ్రామానికి బహుకరించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ గ్రామంలో నాబార్డ్ సేవలు భేష్ అని సంస్థ ను అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, తహసీల్దార్ భారతి, ఎంపీడీవో శ్రీనివాసరావు, పిఆర్ ఏఈ ప్రభాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రమాదేవి, మాజీ ఎంపీపీ శ్రీనివాసులు,ఖాజా పీర్ , సీఐ వెంకటరామిరెడ్డి, ఎస్ ఐ



మధుసూదన్, గ్రామ టిడిపి నాయకులు బత్తుల రమేష్ రెడ్డి, కలచట్ల ప్రసాద్,డీసీసీబీ శివ లీలా, ప్రేసిడెంట్ దామోదర్ రెడ్డి, రాకేష్, సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. అనంతరం నాబార్డ్ ఏజిఎమ్ కార్తీక్ మాట్లాడుతూ గ్రామానికి స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తూ అన్ని రకాలుగా ఆదుకుంటామని కలచట్ల గ్రామానికి ఇంకా నాలుగు సంవత్సరాలు నాబార్డ్ సంస్థ రైతులకు పొలాలలో, వాగులలో చెక్ డ్యాములు నిర్మించి అన్ని విధాలుగా గ్రామాన్ని




అబివృద్ధి చేసి మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో లక్క సాగరం లక్ష్మిరెడ్డి, ప్యాపిలి మండల టిడిపి ఇన్చార్జ్ ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ యాదవ్, మాజీ ఎంపీటీసీ రాంమోహన్ యాదవ్, కొంగనపల్లి మధు, ప్రిన్సిపాల్ మధు, వాటర్ షెడ్ చైర్మన్ రాజా భూపతి, ట్రెజరర్ రవికుమార్,సెక్రటరీ శ్రీనివాసులు, ఫీల్డ్ అసిస్టెంట్ విశ్వనాథ్ యాదవ్, తలారి చిన్న రామాంజనేయులు, భీమన్న,పెద్ద రామాంజినేయులు, కాటినేని నాగరాజు, నాగరాజు యాదవ్,మహేందర్, తిమ్మ నాగేంద్ర, జనసేన సునీల్ తదితర టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకోవాలి: డాక్టర్ శంకర్ శర్మ








**కర్నూలు స్పోర్ట్స్, జులై 25 :** కర్నూలు నగరంలోని డాక్టర్స్ కాలనీలో ఉన్న బాష్యం పాఠశాలలో ఫ్రెషర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కర్నూలుకు చెందిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడారు. ఫ్రెషర్స్ డే అంటే ఉల్లాసంగా ఉత్సాహంగా గడపడం అన్నారు. నిజంగా ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండడం అంటే నిశబ్దంగా ఉండడం అని తెలిపారు. విద్యార్థులు ఏకాగ్రతతో పెద్దవారు ఉపాధ్యాయులు చెప్పే విషయాలు వినాలన్నారు. విద్యార్థి దశలో తాను బాగా చదువుకోవడంతో నేడు ఉన్నతస్థానంలో ఉన్నానని అప్పుడు పరిస్థితులు ఎంతో కష్టంగా ఉండేదని ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవన్నారు. తమ పిల్లలు మంచి స్థానంలో ఉండాలని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని మంచి పాఠశాలలో చదివిస్తున్నారు అని




డాక్టర్ తెలిపారు. ఎవరైతే విద్యార్థి దశలోనే కష్టపడి చదువుకుంటారో వారే భవిష్యత్తులో ఉన్నతస్థానంలో ఉంటారన్నారు. విద్యార్థులు లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటిని దృఢమైన సంకల్పంతో సమయం వృదా చేసుకోకుండా సాధించుకోవాలన్నారు. సెల్ ఫోన్ లో జ్ఞానాన్ని పెంచుకునే విషయాలు చూడాలని సమయాన్ని వృదా చేసే ఇతర విషయాలు చూడకూడదన్నారు. చదువుతో పాటు మంచి ఆరోగ్యం కోసం కురగాయలు,పండ్లు తీసుకోవాలని డాక్టర్ శంకర్ శర్మ సూచించారు. ప్రతి రోజు వ్యాయామం, క్రీడలతో పాటు కొంత సమయం నిశబ్దంగా ఉంటే ఏకాగ్రత పెరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో బాష్యం పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి

**- జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపీఎస్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసిన సదయ్య..**



**కేసముద్రం జులై 25 :** మహబూబాద్ జిల్లా కేసముద్రం పోలీస్ స్టేషన్‌కు చెందిన 1990 బ్యాచ్‌కు చెందిన శ్రీ ఆర్. సాదయ్య (పీసీ నెం. 2106), హెడ్ కానిస్టేబుల్ పదవిలోనుండి అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఏఎస్ఐగా పదోన్నతి పొందారు.జిల్లా ఎస్పీ అభినందనలు తెలియజేశారు. కొత్త పదవుల్లో వారు మరింత నిబద్ధతతో, సమర్థతతో సేవలందించాలని సూచించారు. ప్రజల సమస్యలపై స్పందన, నైతిక విలువలు, క్రమశిక్షణ వంటి అంశాల్లో ఆదర్శంగా నిలవాలని ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ గారు అధికారులకు ఈ సూచనలు చేశారు:ప్రజలతో మమేకం అయ్యే విధంగా పని చేయాలి.పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని మరింతగా బలపరచాలి.సేవలో నిష్ఠ, నిజాయితీకి ప్రాధాన్యత ఇవ్వాలి.యువ పోలీస్ సిబ్బందికి ఆదర్శంగా నిలవాలి.జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం వారి సేవలు మరింత అవసరమవుతాయని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

# తిరుమల ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టి జె యు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



**యాదాద్రి జులై 25 :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన తిరుమల ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా. అనంతరం ల్యాబ్ ఇంచార్జి అవిశెట్టి మధుకు శుభాకాం క్షలు తెలిపారు. వారితోపాటు టి జె యు మండల అధ్యక్షులు గద్దం నాగరాజు , టి జె యు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్, టిజెయు జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సుమలత, టి జె యు మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పరిశీలన



**యాదాద్రి జులై 25** :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం కూరెళ్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజనాన్ని పరి శీలించారు. మధ్యాహ్న భోజనం సంతృప్తికరంగా ఉందని వ్యక్తం చేశారు. అదేవిధంగా వంట వాళ్లకు వానాకాలం ఆకుకూరలు గాని ఇతర కూరగా యలు గాని శుభ్రం చేసి ఉండాలని, వంట పాత్రలు శుభ్రంగా ఉండాలని సూచించారు. వీరి వెంట ప్రధానోపాధ్యాయులు కట్ట రమేష్, ఉపాధ్యాయులు జోగు ఆనంద్ మరియు, హైస్కూల్ ఉపాధ్యాయులు జానయ్య, అంజయ్య, పాల్గొన్నారు.

# మున్సిపల్ 7వ వార్డు ఆఫీసు ప్రారంభించిన కమీషనర్

**యాదాద్రి జులై 25 :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ లోని 7వ వార్డు ఆఫీస్ ప్రారంభం అయింది. మున్సిపల్ కమిషనర్ చేతుల మీదగా ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఎ ఎజాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.7వార్డ్ కాంగ్రెస్ పార్టీ సభ్యుడు కాసుల భాస్కర్,బీజాని భాస్కర్, కల్వకుంట్ల లోకేష్, జూకంటి సంపత్,మెరుగు శ్రీధర్, సాగర్, ఆలేటి పాండు, చింతకింది రేణుక, వేణుగోపాల్, దూడల రాజశేఖర్, పూర్ణచందర్, వార్డ్ ఆఫీసర్లు, పాల్గొన్నారు.



# సమస్యలపై చర్చించే చిత్తశుద్ధి ఏదీ !

పార్లమెంటులో సమస్యపై ఎలా చర్చించాలన్న వ్యూహం కనబడడం లేదు. తాము వాయిదా తీర్మానాలు ఇస్తే చర్చ జరగాల్సిందే అన్న ధోరణిలో విపక్షలు ఉన్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఇది కుదరదు. వాయిదా తీర్మానాలు లేకున్నా అసవరమైన సందర్భాల్లో రూల్ పొజిషన్‌ను బట్టి సమస్యలపై చర్చకు అవకాశం ఉంది. దీనిని ఉపయోగించుకోవడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. ఎందుకంటే ఐదురోజులుగా పార్లమెంట్ ఎలాంటి కార్యలాపాలు లేకుండా సాగుతోంది. అనేక అంశాలు చర్చించాల్సి ఉంది. వారు కోరుకుంటునన బీహార్ ఓటరల్ జాబితాయే గాకుండా అనేక అంశాలు ఉన్నాయి. వాటిని ఎలా చర్చించాలో ప్రణాళిక లేకుండా పోతోంది. తమ గొంతు నొక్కుతున్నారని విపక్షనేత రాహుల్ చెప్పడం సిగ్గుచేటు.రూల్ ప్రకారం పోతే ప్రభుత్వమే దిగివస్తుంది. చచ్చినట్లు అంశం ఏదైనా చర్చిస్తారు. సమాధానం ఇస్తారు. అలా చేయడంలో విపక్ష పార్టీలో విఫలం అవుతున్నాయి. కేవలం వాయిదా తీర్మానాలు ఇవ్వడం, సభను అడ్డుకోవడం, బయటకు వచ్చి మీడియాతో మాట్లాడడం మాత్రమే చేస్తున్నారు. నిజానికి జాతీయ జలవిధానం, నదుల అనుసంధానం, రైతుల సమస్యలు చర్చించడానికి సమయం కావాలి. వీటిని ఎజెండగా చేసుకోవాలి. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. విత్తనాలు, పురుగు మందుల వ్యాపారస్థులు నకిలీలతో రైతులను నిలువునా ముంచుతున్నారు. అధికారులు



చోద్యం చూస్తున్నారు. బ్యాంకు అధికారులు, ఏజెంట్లు కలిసి రైతులకిచ్చే ఋణాలలో కోత పెడుతున్నారు. అడ్తిదారులు, కమిషన్ ఏజెంట్లు, మార్కెట్ అధికారులు, అంతిమంగా అందరూ రైతులను ముంచడానికే సిద్దంగా ఉంటున్నారు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరిం చడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా ధరలు రాక నష్టపోతున్నారు. వీటికితోడు భారీ వర్షాలు దేశాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నాయి. జలాశయాలు నిండుకుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరు తోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఉత్తరాదిలో అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. పార్లమెంటులో ఇలాంటి సమస్యలు చర్చకు రావడం లేదు. ఎంతసేపు ఓటు బ్యాంక్ రాజకీయాలు తప్ప సమస్యలపై ఎంపిలకు అవగాహన లేకుండా పోతోంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. వ్యవసాయం పై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు తగ్గించుకుని మన రైతులను ప్రోత్సహించేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించు కోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకో వాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతులు చేసే విధంగా సన్నద్దం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ రంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడిముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గి పోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపనిగా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగ గలవు. కరువులు వచ్చినా, అధికంగా వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. రైతులనే ప్రోత్సహించి పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలపై చర్చ చేయాలి. రైతులకి మేలు చేస్తానన్న ప్రభుత్వాల ప్రకటనలు ఆచరణలోకి రావడం లేదు. అంతెందుకు రైతులకు గిట్టుబాటును మించి ధరలు దక్కేలా చేస్తామన్న ప్రధాని మోడీ వాగ్దానాన్ని నెరవేర్చగలగాలి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. ఈ విధానాలనే పార్లమెంటులో చర్చించడం లేదు. రాజకీయ పార్టీల ప్రాధాన్యాలు మారాలి. ప్రజల సమస్యలను ఎంచుకున ముందకు సాగితేనే మంచిది.

# శ్రావణమాసం ఆరంభం

## • వ్రతాలు, నోములకు పెద్దపీట

**తిరుమల,జూలై25:** తెలుగు మాసాల్లో ఐదో మాసం శ్రావణ మాసం. శ్రావణ మాసం వర్ష ఋతువులో వస్తుంది.. కనుక విరివిగా వర్షాలు కురుస్తాయి. ఈ నెల హిందువుల లోగిళ్ళు ఆలయాలను తలపిస్తాయి. విష్ణువు, లక్ష్మీదేవులకు అత్యంత ఇష్టమైన మాసం శ్రావణ మాసం.. ఈ నెలలో మహిళలు వ్రతాలు, నోములు, పూజలను ఆచరిస్తారు. ఈ నెలలలో ఆచరించే పూజల వలన విశేష ఫలితాలు లభిస్తాయని పెద్దల చెబుతారు. పౌర్ణమి రోజున చంద్రుడు శ్రవణ నక్షత్రంలో ఉంటాడు.. కనుక ఈ మాసానికి శ్రావణ మాసం అని పేరు వచ్చింది. శ్రీ మహావిష్ణువు జన్మనక్షత్రం శ్రవణ నక్షత్రం.. ఈ నక్షత్రం పేరుతొ ఏర్పడిన శ్రావణమాసం అని.. ఈ మాసంలో చేసే పూజలు అత్యంత ఫలప్రదమని పురాణాల కథనం. లక్ష్మీ ప్రదమైన మాసం.. శ్రావణ మాసం ఈ ఏడాది జూలై 25 వ తేదీ శుక్రవారం నుంచి ప్రారంభం అయ్యింది. శ్రావణ మాసం వచ్చిందంటే చాలు మహిళలు ఆనందిస్తారు. తొలిరోజే శుక్రవారంతో ప్రారంభం కావడం విశేషం. ఇకపోతే శ్రావణం ప్రధానంగా వ్రతాలు, నోములకు ప్రసిద్ధి. మంగళవారం మంగళగౌరి వ్రతం.. ఈ మాసంలో మంగళవారం రోజున మంగళ గౌరీ వ్రతాన్ని ఆచరిస్తారు. పార్వతి దేవికి మరొక పేరు గౌరీ దేవిని పూజిస్తారు. ముఖ్యంగా కొత్తగా పెళ్ళయిన వధువులు.. తప్పనిసరిగా ఈ వ్రతాన్ని చేస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల మహిళలు నిండు ముత్తయిదువులుగా జీవిస్తారని ప్రతీతి. ఈ మాసంలో




శ్రీ వరలక్ష్మీ దేవిని పూజిస్తూ.. ప్రతి శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తారు. ముఖ్యంగా పూర్ణిమ ముందు వచ్చే శుక్రవారం రోజున మహిళలు వరలక్ష్మీవ్రతాన్ని ఆచరిస్తారు. ఈ రోజున వరలక్ష్మీ దేవతను పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానమని నమ్మకం. అంతేకాదు ఈరోజున లక్ష్మీదేవిని పూజిస్తే అష్టయిశ్వర్యాలైన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం. లక్ష్మీదేవి అనుగ్రహంతో కుటుంబం సుఖ సంతోషాలతో నెలకొంటుందని విశ్వాసం. దీపావళి తర్వాత జరుపుకొనే నాగులచవితి లాగ.. కొన్ని ప్రాంతాల్లో నాగుల పంచమిని జరుపుకుంటారు. ఈ రోజున నాగులకు పూజలను నిర్వహిస్తారు. పుట్ట వద్దకు వెళ్ళి పాలు పోసి, నాగ దేవతను పూజిస్తారు. ఉపవాసం ఉంటారు. శ్రావణశుద్ధ ఏకాదశిని పుత్రదా ఏకాదశి లేదా లలిత ఏకాదశి అంటారు. సంతానం లేనివారు వ్రతాన్ని ఆచరించడం శుభఫలితాను ఇస్తుంది. అంతేకాదు ఈరోజున గొడుగు దానమిస్తే విశేష ఫలితాన్ని పొందవచ్చని పురాణాలు పేర్కొన్నాయి. శ్రావణ రాఖీపూర్ణిమ లేదా జంధ్యాల పౌర్ణమి రోజు తన సోదరిని మేలు కోరుతూ సోదరి.. సోదరుని చేతికి రాఖీ కట్టే పండుగే ఈ రాఖీ పూర్ణిమ. అన్నదమ్ములకు రాఖీ కట్టి, నుదుట బొట్టు పెట్టి అనంతరం మిఠాయిలను తినిపిస్తారు. సోదరుడు సోదరిని ఆశీర్వదించి కానుకలివ్వడం ఆనవాయితీ. దీనినే జంధ్యాల పౌర్ణమి అని కూడా అంటారు. యజ్ఞోపవీతాన్ని విసర్జించి కొత్తది ధరించడం ఆచారం. అందుకనే ఈ పౌర్ణమిని జంధ్యాల పూర్ణిమ అని కూడా అంటారు. శ్రావణ పున్నమి రోజున శ్రీమహావిష్ణువు వేదాలను రక్షించడం కోసం హయగ్రీవ రూపం ధరించినట్లు పురాణాలు పేర్కొన్నాయి. అందుకనే ఈరోజున కొన్ని ప్రాంతాల వారు హయగ్రీవ జయంతిగా జరుపుకుంటారు. అయన అనుగ్రహం కోసం పూజలు నిర్వహించి.. శనగలు, ఉలవలతో గుగ్గిళ్ళు చేసి నైవేద్యంగా సమర్పిస్తారు. తుంగభద్రానది తీరంలో మంత్రాలయంలో కొలువైన శ్రీ గురు రాఘ వేంద్రస్వామి జయంతి వేడుకలను శ్రావణ కృష్ణ విదియరోజున ఘనంగా నిర్వహిస్తారు. దుష్టశిక్షణ.. శిష్టరక్షణ కోసం శ్రీ మహావిష్ణువు ఎత్తిన ఎనిమిదో అవతారమే శ్రీకృష్ణ అవతారం. శ్రీకృష్ణపరమాత్మ జన్మించిన రోజు శ్రీకృష్ణాష్టమి. ఈరోజుని కృష్ణాష్టమి గా దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. ఈరోజు ఉట్టికొట్టడం ఆచారం. ఈ మాసంలో బహుళ పక్షంలో వచ్చే ఏకాదశిని కామిక ఏకాదశి అని అంటారు. ఈరోజున నవనీతాన్ని (వెన్న) దానం చేయడం వలన ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయని నమ్మకం. శ్రావణ మాసములో కృష్ణపక్ష అమావాస్యని పొలాల అమావాస్యగా పిలుస్తారు. సంతానం కోసం ఈరోజున మహిళలు ప్రత్యేక పూజను నిర్వహిస్తారు. ఈరోజున అమ్మవారిని పూజిస్తే.. పిల్లలు కలుగుతారని నమ్మకం.



# వ్యవసాయం అతిపెద్ద ఉత్పాదక రంగం


## • దానిని ప్రోత్సహిస్తే ఆర్థిక పురోగతి

**న్యూఢిల్లీ,జూలై27:** స్వవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయరంగ నిపుణులు ఇదే అభిప్రాయ పడుతున్నారు. నిరుద్యోగులు గ్రామాలకు తరలాలని, వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని అన్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. ఇబ్బడిముబ్బడిగా ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమ టోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగు బడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. ఆర్థిక పునరుత్తేజానికి, వృద్ధిరేటును పెంచడానికి నవతరం సంస్కరణలు అవసరమని తెలిపారు. విద్యుత్తు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల రంగాల సమస్యలు సత్వరం పరిష్కరించాల్సి ఉందని, ప్రైవేటు పెట్టుబడులు పెరిగేందుకు సరికొత్త సంస్కరణలు అవసరమని తెలిపారు. ప్రైవేటురంగ విశ్లేషకుల నుంచి వృద్ధిరేటు అంచనాలు వేర్వేరుగా ఉంటున్నాయని, వీటిల్లో చాలావరకు ప్రభుత్వ అంచనాల కంటే తక్కువగా ఉంటున్నాయని గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని, పరిష్కారానికి నూతన సంస్కరణలు అవసరమని నిపునుల హెచ్చరికలు పట్టించుకోవడం లేదు. విద్యుత్తు, ఎన్‌బీఎఫ్‌సీ రంగాల్లో సత్వరం సమస్యలు పరిష్కరించాలి. ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు వచ్చేలా దీర్ఘకాలిక దృక్పథం కలిగిన సంస్కరణలూ కావాలి. ప్రోత్సాహకాలు, ఉద్దీపనలు తాత్కాలికంగా మాత్రమే ఉపకరిస్తాయి. ఇప్పుడు మెరుగైన విధానం కాదు, ప్రత్యేక విధానం కావాలి.



# ఇడి తీరుపై మళ్లీ 'సుప్రీం' అసహనం

పాలకవర్గాలు తమ ప్రత్యర్థులపై పగ సాధించడానికి దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నాయన్న ఆరోపణలు గత కొంతకాలంగా వస్తున్నాయన్న సంగతి తెలిసిందే. ఇడి లేదా సిబిఐ దాడుల వెనుక కేంద్ర ప్రభుత్వ హస్తం ఉంటుందన్న విమర్శలు కొట్టిపారేయడానికి వీలులేదు. ఇదే నేపథ్యంలో రాజకీయ ప్రయోజనాల కోసం ఇడి (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్)ని వాడుకుంటున్నారని, ఇడి అధికారులూ అన్ని హద్దులు దాటేస్తున్నారని సుప్రీం కోర్టు సోమవారం (జులై 21న) తీవ్ర అసహనం వ్యక్తం చేయడం పాలకవర్గాల డొల్లతనాన్ని బయటపెట్టడమే. అంతేకాదు రాజకీయాల్లో పావుగా మారవద్దని ఇడికి కోర్టు హెచ్చరించింది. రెండు కేసుల విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. వీటిలో ఒకటి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్య ముడా కేసుకు సంబంధించింది. రెండోది క్లయింట్‌లకు సలహాలు ఇచ్చినందుకు సీనియర్ న్యాయవాదులకు ఇడి సమన్లు జారీ చేసిన కేసు. కర్ణాటక కేసులో దిగువ కోర్టుతోపాటు హైకోర్టు కూడా సిద్ధరామయ్య భార్యకు ఉపశమనం కల్పిస్తూ చాలా స్పష్టంగా తీర్పులు ఇచ్చినప్పటికీ ఇడి అప్పీలు చేయడాన్ని సిజెఐ ప్రశ్నించారు. రాజకీయ యుద్ధాలు ఎన్నికల వరకే పరిమితం కావాలి కానీ ఇందులో మిమ్మల్ని ఎందుకు వాడుకుంటున్నారు అని



ఇడిని ప్రత్యక్షంగా ప్రశ్నించారు. మహారాష్ట్రలోనూ ఇడి నుంచి ఇలాంటి వైఖరినే చూశామని సిజెఐ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా ఇడిపై మద్రాసు హైకోర్టు కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. మనీలాండరింగ్ చట్టం పరిధిలోకి రాని అంశాలపై ఇడి కేసులు నమోదు చేయడం, ఆస్తులు జప్తు చేయడాన్ని మద్రాస్ హైకోర్టు తప్పుపట్టింది. పాలకవర్గాల చేతిలో కీలుబొమ్మగా మారి విపక్షపార్టీల నేతలపైనే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దాడులు జరుగుతున్నాయని, ఇడి డొల్లతనాన్ని సాక్షాత్తు సుప్రీం కోర్టే గణాంకాల సాక్షిగా ఎండగట్టడం గతంలోనూ జరిగింది. అయినా ఇడి తీరు మారడం లేదు. బిజెపి పాలనలో సిబిఐ, ఇడి దాడులు విచ్చలవిడిగా సాగుతున్నాయని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. 2004లో ఇడి 112 దాడులు మాత్రమే చేయగా, 2022లో ఈ సంఖ్య 3010 కి చేరింది. అంటే 27 రెట్లు పెరిగిందని తెలుసుకోవాలి. మనీలాండరింగ్ కేసుల్లో నమోదవుతున్న వాటిలో ఎక్కువ శాతం శిక్షలే పడటం లేదని, ఈ విషయంలో ఇడి సాక్ష్యాధారాలు సమర్పించడంలో విఫలమవుతోందని సుప్రీం కోర్టు గతంలో తీవ్రంగా మందలించింది. యుపిఎ హయాంలో ఇడి నమోదు చేసిన కేసులు, జప్తు చేసిన ఆస్తులు, ఎన్‌డిఎ ఏలుబడిలో గత కొన్నేళ్లుగా నమోదవుతున్న కేసులు, జప్తులను పరిశీలిస్తే ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడుతున్నాయి. యుపిఎ ప్రభుత్వ హయాంలో (200405 నుంచి 2013 14) ఇడి ఆధ్వర్యంలో కేవలం రూ. 5346 కోట్ల ఆస్తులే జప్తు కాగా, మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత 2014 నుంచి 2022 వరకు రూ. 99,356 కోట్ల విలువైన ఆస్తులు జప్తు అయ్యాయి.

# హల్క్ హొగన్ మరణం

## గుండెపోటుతో చికిత్స పొందుతూ మృతి

ఆగ్నేయాసియాతోపాటు ప్రపంచవ్యాప్తంగా రెజ్లింగ్ అభిమానులకు బిగ్ షాక్. ప్రొఫెషనల్ రెజ్లింగ్‌లో కొత్త చరిత్ర సృష్టించిన లెజెండరీ రెజ్లర్ హల్క్ హొగన్ 71 ఏళ్ల వయసులో మరణించారు. ఫ్లోరిడా, క్లియర్‌వాటర్‌లోని తన నివాసంలో గుండెపోటు (కార్డియాక్ అరెస్ట్) రావడంతో ఆయనను వెంటనే ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూనే ఆయన మరణించినట్టు అంతర్జాతీయ మీడియాలో చెబుతోంది. ఈ ఘటన రెజ్లింగ్ ప్రపంచాన్ని విషాదంలో ముంచెత్తింది. ఆయన అభిమానులను షాక్‌కి గురయ్యారు. హల్క్ హొగన్ గత కొన్ని నెలలుగా ఆరోగ్య సమస్యలతో పోరాడుతున్నారని వార్తలు వచ్చాయి. మే 2025లో ఆయన గొంతు, మెడకు సంబంధించిన శస్త్రచికిత్స (ఫోర్-లెవల్ ఎంటీరియర్ సెర్వికల్ డిస్కెక్టమీ అండ్ ఫ్యూషన్) చేయించుకున్నారు. ఈ శస్త్రచికిత్స ఆయన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపింది. అయినప్పటికీ ఆయన కోలుకుంటున్నారని కుటుంబం ప్రకటించింది. ఇటీవల ఆయన కోమాలో ఉన్నారని రుమర్లు వచ్చినప్పటికీ, ఆయన భార్య స్కై డైలీ ఈ ఆరోపణలను ఖండించారు. ఆమె ఇన్‌స్టాగ్రామ్ ద్వారా "ఆయన కోమాలో లేరు, ఆయన గుండె చాలా స్ట్రాంగ్‌గా ఉంది. కోలుకుంటున్నారు" అని ప్రకటించారు. ఇంతలో ఆయన మరణించారనే వార్త అభిమానుల్లో నిరాశను కలిగించింది. హల్క్ హొగన్ అసలు పేరు టెర్రీ యూజీన్ బోలియాగా .1953 ఆగస్టు 11న అమెరికా జార్జియా రాష్ట్రంలోని ఆగస్టాలో జన్మించారు. రెజ్లింగ్ రంగంలోకి అడుగుపెట్టిన తర్వాత ఆయన "హల్క్ హొగన్" అనే పేరుతో ప్రసిద్ధి చెందారు. 1970ల నాటికి ఆయన రెజ్లింగ్‌లో తన ప్రత్యేక శైలితో ఆకట్టుకున్నారు. 1980లలో ఆయన "హల్కమేనియా" అనే ఉత్సాహభరితమైన స్టోరీని క్రియే చేశారు.



రెజ్లింగ్‌ను ప్రపంచవ్యాప్త క్రీడగా మార్చారు. ఆయన ఎరుపు, పసుపు రంగుల డ్రెస్‌లు, హ్యాండిల్‌బార్ ముస్తాచ్,అనే ప్రసిద్ధ డైలాగ్‌తో అభిమానులను మంత్రముగ్ధులను చేశారు.హల్క్ హొగన్ రెజ్లింగ్ రంగంలో అనేక రికార్డులను సృష్టించారు. హల్క్ హొగన్ ఏడు సార్లు ఛాంపియన్‌షిప్ గెలిచారు. మొదటి తొమ్మిది రెజ్ల్‌మేనియా ఈవెంట్‌లలో ఎనిమిదిసార్లు ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ఆయన ఆండ్రే ది జెయింట్, రాండీ సేవేజ్, ది రాక్ వంటి లెజెండ్‌లతో పోరాడిన విషయం రెజ్లింగ్ చరిత్రలో ప్రత్యేకమైనది. 1996లో ఆయన తన "హాలీవుడ్ హల్క్ హొగన్" పేరుతో న్యూ వరల్డ్ ఆర్డర్ఫ్యాక్షన్‌ను స్థాపించి, తన కెరియర్‌లో కొత్త అధ్యాయం ప్రవేశపెట్టారు. ఈ మార్పు రెజ్లింగ్ రంగంలో భారీ మలుపు తిప్పింది. రెజ్లింగ్ బియోండ్: సినిమాలు మరియు టీవీరెజ్లింగ్‌తోపాటు హల్క్ హొగన్ హాలీవుడ్‌లోనూ తన గుర్తింపు సాధించారు. 1982లో వచ్చిన "రాకీ III" సినిమాలో థండర్‌లిప్స్ పాత్రలో నటించి ప్రేక్షకులను ఆకర్షించారు. "నో హోల్డ్స్ బార్డ్", "సబర్బన్ కమాండో", "మిస్టర్ నానీ" వంటి సినిమాల్లో నటించిన ఆయన, తన రెజ్లింగ్ బలాన్ని సినిమాల్లోనూ ప్రదర్శించారు. "హొగన్ నోస్ బెస్ట్" అనే రియాలిటీ టీవీ షోలో తన కుటుంబంతో కలిసి పాల్గొనడం ద్వారా ఆయన ప్రజల మదిలో మరింత స్థిరపడ్డారు. ఈ షో 2005 నుంచి 2007 వరకు ప్రసారం అయ్యింది. హల్క్ హొగన్ తన రెజ్లింగ్ కెరియర్‌లో అనేక విధాలుగా గాయపడ్డారు. ఇవి ఆయన ఆరోగ్యంపై ఎక్కువ ఒత్తిడి తీసుకొచ్చాయి. గత దశాబ్దంలో ఆయన 25 శస్త్రచికిత్సలు చేయించుకున్నారని ఆయన ఒకసారి వెల్లడించారు. అయినా తన ఆరోగ్య సమస్యలను అధిగమించి రెజ్లింగ్ రంగంలో తిరిగి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. 2025లో రియల్ అమెరికన్ ఫ్రీస్టైల్ రెజ్లింగ్ అనే కొత్త వెంచర్‌ను ప్రారంభించి, దాని కమిషనర్‌గా నియమితులయ్యారు. ఈ క్రీడను ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు ఆయన ఆసక్తి చూపించారు. హల్క్ హొగన్ మరణించిన రోజున ఉదయం, ఫ్లోరిడాలోని నివాసానికి అత్యవసర సేవల విభాగాలు చేరుకున్నాయి. గుండెపోటు రావడంతో ఆయనను స్ట్రెచర్‌పై ఆస్పత్రికి తరలించగా, అక్కడ ఆయన మరణించినట్టు నిర్ధారణ అయ్యింది.






# చరిత్ర సృష్టించిన కోనేరు హంపి, దివ్య దేశ్‌ముఖ్

చెస్ ప్రపంచ కప్‌లో భారత్ చరిత్ర సృష్టించింది. చెస్ వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకున్న మొదటి భారత క్రీడాకారిణిగా దివ్య దేశ్‌ముఖ్ నిలిచింది. ఫైనల్ చేరిన రెండో భారత క్రీడాకారిణిగా తెలుగు తేజం, గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి నిలిచింది. అంంతకు ముందు ఫిడె చెస్ వరల్డ్ కప్ సెమీఫైనల్లోకి ప్రవేశించిన తొలి భారత క్రీడాకారిణిగా కోనేరు హంపి చరిత్ర సృష్టించగా, ఈ జాబితాలో రెండో క్రీడాకారిణిగా దివ్య దేశ్‌ముఖ్ నిలిచింది. భారతదేశానికి చెందిన గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి ఫిడే చెస్ ప్రపంచ కప్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. గురువారం రాత్రి జరిగిన సెమీ-ఫైనల్ టై బ్రేక్‌లో చైనాకు చెందిన టింగ్‌జీ లేయిని ఓడించి కోనేరు హంపి ఫైనల్లోకి ప్రవేశించింది. ఈ విజయంతో కోనేరు వచ్చే ఏడాది జరగనున్న కాండిడేట్స్ టోర్నమెంట్‌కు నేరుగా అర్హత సాధించారు. ఫైనల్లో భారత్‌కే చెందిన దివ్య దేశ్‌ముఖ్‌తో హంపి తలపడనుంది.చెస్ ప్రపంచకప్‌లో రెండో సెమీఫైనల్ భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి, చైనాకు చెందిన టింగ్‌జీ లేయి మధ్య జరిగింది. అయితే ఈ సెమీఫైనల్‌లో 2 క్లాసికల్ లెగ్‌లు డ్రాగా ముగియడంతో ఫలితాన్ని తేల్చడానికి టై బ్రేక్ నిర్వహించాల్సి వచ్చింది. గురువారం రాత్రి జరిగిన టైబ్రేక్‌లో చైనా క్రీడాకారిణి టింగ్‌జీని 5-3 తేడాతో ఓడించి కోనేరు హంపి ఫైనల్‌కు చేరుకుంది. చెస్ వరల్డ్ కప్‌లో ఫైనల్ చేరడం ఆమెకు ఇదే తొలిసారి. ఫిడే మహిళల చెస్ వరల్డ్ కప్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. తొలిసారి ఇద్దరు భారత క్రీడాకారిణులు ఫైనల్ చేరుకున్నారు. తెలుగు తేజం, భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి, 19 ఏళ్ల టీనేజ్ సంచలనం దివ్య దేశ్‌ముఖ్ ఫైనల్లో తలపడనున్నాయి. FIDE మహిళల చెస్ ప్రపంచ కప్ ఫైనల్ చేరుకున్న తొలి భారత క్రీడాకారిణి దివ్య. గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి సైతం ప్రపంచ ఛాంపియన్, మాజీ ఛాంపియన్లను ఓడించి ఫైనల్ చేరింది. చెస్ వరల్డ్ కప్ ఫైనల్లో ఇద్దరు భారత క్రీడాకారిణులు తలపడనుండటంతో ప్రపంచం దృష్టి వీరి ఫైనల్ మ్యాచ్‌పై పడింది.



# పేసర్ యశ్ దయాళ్‌పై పోక్సో కేసు నమోదు

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పేసర్ యశ్ దయాళ్ మరో వివాదంలో చిక్కుకున్నాడు. క్రికెట్‌లో కెరీర్ చూపిస్తానని నమ్మించి రెండేళ్లుగా యశ్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని రాజస్థాన్‌కు చెందిన ఓ యువతి ఆరోపించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు రాజస్థాన్‌లోని సంగనేర్ పోలీస్ స్టేషన్‌లో యశ్ దయాళ్‌పై పోక్సో కేసు నమోదైంది. దీంతో యశ్ దయాల్ మరోసారి చిక్కుల్లో పడ్డాడు.జైపుర్‌లో తొలిసారి తాను యశ్ దయాళ్‌ను కలిసినట్లు బాధితురాలు తన ఫిర్యాదులో వెల్లడించింది. క్రికెట్ కెరీర్‌లో సలహాలు ఇస్తానంటూ సీతాపురలోని ఓ హొటల్‌కు తనను పిలిచి అక్కడ లైంగిక దాడికి పాల్పడినట్లు పేర్కొంది. ఆ తర్వాత నుంచి బ్లాక్ మెయిల్ చేస్తూ రెండేళ్ల పాటు తనపై పలుమార్లు అత్యాచారం చేసినట్లు ఆరోపించింది. లైంగిక వేధింపులు మొదలైనప్పుడు బాధితురాలి ఏజ్ 17 ఏళు కావడంతో పోక్సో చట్టం కింద యశ్ దయాళ్‌పై సంగనేర్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. కాగా, వరుస లైంగిక ఆరోపణల కారణంగా యశ్ దయాల్ క్రికెట్ కెరీర్ ప్రశ్నార్థకం అయ్యింది.




ఆరోపణలు నిజమని తేలితే అతడికి కనీసం పదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశాలు ఉన్నాయి.ఇప్పటికే ఉత్తర్‌ప్రదేశ్‌లోని గాజియాబాద్‌కు చెందిన ఓ యువతి జూన్‌లో యశ్ దయాళ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసింది. గత ఐదేళ్లుగా యశ్ తనతో రిలేషన్ షిప్‌లో ఉన్నాడని చెప్పింది. కాబోయే కోడలు అంటూ ఇంట్లో పరిచయం చేసి ఆ తర్వాత శారీరకంగా, మానసికంగా హింసకు గురిచేశాడని చెప్పింది. కొంతకాలం తర్వాత యశ్‌కు ఇతర అమ్మాయిలతో సంబంధాలున్నాయని తెలిసిందని వెల్లడించింది. ఈ క్రమంలో గాజియాబాద్‌లోని ఇందిరాపురం పోలీస్ స్టేషన్లో యశ్ దయాళ్‌పై బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు దయాళ్‌పై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.అయితే తనపై వచ్చిన లైంగిక ఆరోపణలను ఖండించాడు యశ్ దయాళ్. అనంతరం అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ సిద్ధార్థ వర్మ, జస్టిస్ అనిల్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం యశ్ దయాళ్‌ను అరెస్టు చేయకుండా స్టే విధించింది. అడ్వకేట్ జనరల్‌ను కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది.కాగా, కెరీర్‌లో నిలదొక్కుకుంటున్న సమయంలో వరుసగా యశ్ దయాళ్‌పై వరుసగా లైంగిక ఆరోపణలు వస్తున్నాయి. ఈ కేసులు అతడి క్రికెట్ కెరీర్‌ను దెబ్బతిసే అవకాశం ఉందని కొందరు క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడు తున్నారు. కాగా, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) లో 2022లో గుజరాత్ టైటాన్స్ తరఫున ఎంట్రీ ఇచ్చాడు యశ్ దయాళ్. ఆ సీజన్‌లో 11 వికెట్లు తీసి ఫర్వాలేదనిపించాడు. 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున బరిలోకి దిగిన యశ్ తన బౌలింగ్‌తో అదరగొట్టాడు. జట్టులో కీలకమైన బౌలర్‌గా మారిపోయాడు. ఈ సీజన్‌లో మొత్తం 13 వికెట్లు తీసి ఆర్సీబీ టైటిల్‌ను నెగ్గడంలో కీలక పాత్ర వహించాడు. అంతలోనే యశ్ దయాళ్‌పై నెలల వ్యవధిలోనే రెండు సార్లు లైంగిక ఆరోపణలు రావడం గమనార్హం.

# నాలుగో టెస్ట్, రెండో రోజు భారత్ 358 పరుగులకు ఆలౌట్




ఇంగ్లాండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్ట్, రెండో రోజు భారత్ 358 పరుగులకు ఆలౌట్ అయ్యింది. మాంచెస్టర్ టెస్ట్‌లో మొదటి రోజు రిషబ్ పంత్ గాయపడిన కారణంగా, ఈ రోజు ధ్రువ్ జురేల్ వికెట్ కీపర్ బాధ్యతలు చేపట్టాడు. అయితే అవసరమైతే రిషబ్ పంత్ బ్యాటింగ్‌కు వస్తాడని బీసీసీఐ ముందే చెప్పింది.రెండో రోజు ఆట మొదలైన తరువాత జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో హ్యారీ బ్రూక్‌కు క్యాచ్ ఇచ్చి రవీంద్ర జడేజా (20 పరుగులు) వెనుదిరిగాడు. ఈ విధంగా భారత్ టీమ్ 5వ వికెట్ కోల్పోయింది. శార్దూల్ ఠాకూర్ 41 పరుగుల వద్ద (ఆరో వికెట్) ఔట్ అయ్యాడు. దీని తరువాత మొదటి రోజు రిటైర్డ్ హర్ట్‌గా మైదానాన్ని వీడిన రిషబ్ పంత్ బ్యాటింగ్‌కు వచ్చాడు. తరువాత వాషింగ్టన్ సుందర్ (27 పరుగుల) భారీ షాట్ ఆడి క్రిస్ వోక్స్‌కు చిక్కాడు. ఈ విధంగా భారత్ టీమ్ ఏడో వికెట్ కోల్పోయింది. తరువాత వచ్చిన అన్షుల్ కాంబోజ్ డకౌట్ అయ్యాడు. ఈ క్రమంలోనే రిషబ్ పంత్ అర్థ శతకం సాధించాడు. అయితే ఆర్చర్ రిషబ్ పంత్‌ను (54 పరుగుల వద్ద) క్లీన్ బౌల్డ్ చేశాడు. బుమ్రా (4 పరుగులు) పదో వికెట్‌గా వెనుదిరిగాడు. దీనితో తొలి ఇన్నింగ్స్‌లో 358 పరుగులకు ఆలౌట్ అయ్యింది. మరోవైపు ఇంగ్లాండ్ బౌలర్లలో బెన్ స్టోక్స్ 5, ఆర్చర్ 3, వోక్స్, డాసన్ చెరో వికెట్ పడగొట్టారు.ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన జాక్ క్రాలీ, డకెట్ దూకుడుగా ఆడారు. బెన్ డకెట్ కేవలం 46 బంతుల్లోనే అర్థ శతకం సాధించాడు. మరోవైపు జాక్ క్రాలీ కూడా 73 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. అయితే వీరి భాగస్వామ్యాన్ని జడేజా విడదీశాడు. జడేజా వేసిన 32 ఓవర్ చివరి బంతికి స్లిప్‌లో కేఎల్ రాహుల్‌కు క్యాచ్ ఇచ్చి జాక్ క్రాలీ (84 పరుగులు) వెనుదిరిగాడు. మంచి దూకుడుతో ఆడిన బెన్ డకెట్ (94 పరుగులు) వద్ద అన్షుల్ కాంబోజ్ వేసిన బంతిని ఆడి వికెట్ కీపర్ జురెల్‌కు క్యాచ్ ఇచ్చాడు. అన్షుల్‌కు టెస్ట్ కెరీర్‌లో ఇదే తొలి వికెట్ కావడం గమనార్హం. రెండో రోజు ఆట ముగిసే సమయానికి జో రూట్ (11 పరుగులు), ఓలీ పోప్ (20 పరుగులు) చేశారు. ఇంగ్లాండ్ రెండో రోజు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో రెండు వికెట్ల నష్టానికి 225 పరుగులు చేసింది. అంటే ఇంగ్లాండ్ ఇంకా 133 పరుగుల వెనుకంజలో ఉంది.నాలుగో టెస్ట్ మొదటి రోజు ఆడుతున్న సమయంలో బంతి బ్యాట్‌కు తగిలిన తర్వాత కుడి పాదానికి బలంగా తాకడంతో రిషబ్ పంత్‌కు గాయమైంది. పాదం బాగా వాయడంతోపాటు రక్తస్రావం కూడా జరిగింది. దీంతో రిషబ్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. నడవలేని పరిస్థితుల్లో ఉన్న రిషబ్ పంత్‌ను గోల్ఫ్‌కార్ట్‌లో పెవిలియన్‌కు తరలించారు. పంత్ 6 వారాలపాటు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సూచించినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. అయితే ఇవాళ అనూహ్యంగా రిషభ్ పంత్ బ్యాటింగ్‌కు దిగడం, అర్థ సెంచరీ చేయడం గమనార్హం. మరోవైపు జోఫ్రా ఆర్చర్ లైన్-లెంగ్త్ తో విధ్వంసం సృష్టించాడు. మ్యాచ్ ప్రారంభంలో రాణించినప్పటికీ.. ఆర్చర్ భారత తొలి ఇన్నింగ్స్ లోయర్ ఆర్డర్ లో వికెట్లు తీశాడు. ఆర్చర్ టీమిండియాకు గట్టి షాక్ ఇచ్చాడు. ముఖ్యమైన మూపడు వికెట్లు పడగొట్టాడు. దీంతో టీమిండియాకు భారీ ఎదురుదెబ్బ తగిలిందని చెప్పవచ్చు. రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రాలను అవుట్ చేసి..ఇంగ్లీష్ జట్టుకు ఊపిరిపోశాడని చెప్పవచ్చు. కాలు నొప్పితో బాధపడుతున్నప్పటికీ బ్యాటింగ్ కు వచ్చిన రిషబ్ పంత్ వికెట్ కీలకమైంది. శార్దూల్ ఠాకూర్ ఔట్ అయిన తర్వాత పంత్ బ్యాటింగ్ కు వచ్చాడు. 17 పరుగులు చేశాడు. తన 37 పరుగుల ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్లాడు. పంత్ క్రీజులో తన సమయాన్ని ఉపయోగించుకున్నాడు. కాలు నొప్పి ఉన్నప్పటికీ పంత్.. పోరాట స్ఫూర్తితో దూకుడు బ్యాటింగ్ కొనసాగింది. ఆర్చర్ బంతికి పంత్ సిక్స్ కూడా కొట్టాడు. ఫైనల్ గా ఆర్చర్ వేసిన బౌల్ కు బౌల్డ్ అయ్యాడు. మాంచెస్టర్ టెస్ట్‌లో, జోఫ్రా ఆర్చర్ భారత ఇన్నింగ్స్‌లో 113వ ఓవర్‌ను బౌలింగ్ చేశాడు. ఈ ఓవర్‌లోని మూడవ బంతిని.. మంచి లెంగ్త్‌తో బౌలింగ్ చేశాడు. అది ఆఫ్ స్టంప్ దగ్గర నుండి స్వింగ్ అయింది. పంత్ దానిని డిఫెండ్ చేయడానికి ప్రయత్నించడంలో విఫలమైంది. బంతి నేరుగా స్టంప్‌ను తాకింది. బంతి చాలా వేగంగా తగిలి స్టంప్ గాలిలోకి ఎగిరి చాలా దూరం వెళ్లి వెనక్కి పడిపోయింది. గాయం ఉన్నప్పటికీ బ్యాటింగ్‌కు వచ్చిన పంత్, ఈ విధంగా అవుట్ అవడంతో నిరాశకు గురయ్యాడు. మహ్మద్ సిరాజ్ పంత్ ను ఓదార్చాడు. పంత్‌ను అవుట్ చేసిన తర్వాత, జోఫ్రా ఆర్చర్ చాలా ఉత్సాహంగా సంబరాలు చేసుకుంటున్నట్లు కనిపించాడు. స్టంప్ ను కాలితో తన్నుతూ సంబురాలు చేసుకోవడం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# తల్లి అవాలనుంది.! కానీ..



ఆడవాళ్లకు మాతృత్వం అనేది ఎంతో గర్వం. ఆడదానిగా పుట్టాక అమ్మ అని పిలిపించుకోవాలని ఎవరికైనా ఉంటుంది. దానికి ఎంతటి సెలబ్రిటీలైనా మినహాయింపు కాదు. అందరిలానే తనకు కూడా అమ్మ కావాలని ఉన్నట్టు సక్సెస్‌ఫుల్ హీరోయిన్, మరాఠీ భామ మృణాల్ ఠాకూర్ చెప్తున్నారు. అయితే అమ్మడి కామెంట్స్ విని అంతా షాకవుతున్నారు. టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ హీయిన్లలో మృణాల్ ఠాకూర్ కూడా ఒకరు. మృణాల్ ముందు బాలీవుడ్ లో పరిచయమైనా అక్కడ తనకు రావాల్సిన గుర్తింపు రాలేదు. అయితే ఏ ముహూర్తాన సీతారామం సినిమా చేశారో కానీ అప్పట్నుంచి మృణాల్ కెరీర్ టర్న్ అయిపోయింది. సీతారామంతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు మృణాల్. ఆ సినిమా తర్వాత అమ్మడికి అవకాశాలు క్యూ కట్టాయి. కానీ మృణాల్ మాత్రం చాలా సెలెక్టివ్ గా సినిమాలను ఎంపిక చేసుకుంటూ కెరీర్ లో ముందుకెళ్తున్నారు. ప్రస్తుతం టాలీవుడ్ లో షానియెల్ డియో దర్శకత్వంలో అడివి శేష్ హీరోగా డెకాయిట్ అనే సినిమా చేస్తున్న మృణాల్ మరో వైపు బాలీవుడ్ లో కూడా సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం మృణాల్ నటించిన సన్నాప్ సర్దార్2 రిలీజ్ కు ముస్తాబవుతుంది. ఆ చిత్ర ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొంటున్న మృణాల్ పెళ్లిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనక్కూడా త్వరగా పెళ్లి చేసుకుని, పిల్లలను కనాలని ఉందని చెప్పిన మృణాల్, ఫ్యూచర్ లో భర్త, పిల్లలతో కలిసి ఉన్న లైఫ్ గురించి నిరంతరం కలలు కంటుంటానని అన్నారు. కానీ ప్రస్తుతానికి మాత్రం తన ఫోకస్ మొత్తం కెరీర్ పైనే ఉందని, ఇంకా ఇండస్ట్రీలో చాలా చేయాలనుకుంటున్నట్టు మృణాల్ తెలిపారు. కెరీర్ పరంగా ఫుల్ గా శాటిస్‌ఫై అయ్యాకే వ్యక్తిగత జీవితంపై ఫోకస్ చేస్తానని మృణాల్ చెప్పిన మాటలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే మృణాల్ ఈ విషయంలో చాలా తెలివిగానే ఆలోచిస్తున్నారు. పెళ్లి తర్వాత ఎంతలేదన్నా హీరోయిన్లకు ఆఫర్లు తగ్గడం కామన్. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకునే మృణాల్ పర్సనల్ లైఫ్ పై ఫోకస్ చేయడం లేదని అనుకోవచ్చు.

# సినిమాల విషయంలో నా సోదరుడికి ఎలాంటి సలహాలు ఇవ్వను

సినిమాల విషయంలో తన సోదరుడు ఆనంద్‌కు ఎలాంటి సలహాలు, సూచనలు ఇవ్వనని, ఆ స్థానంలో తన కుమారుడు ఉన్నా ఇలాగే వ్యవహరిస్తానని సినీ నటుడు విజయ్ దేవరకొండ అన్నారు. 'కింగ్‌డమ్' చిత్రం ప్రమోషన్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, ఫలానా సినిమా చేస్తున్నానని తన సోదరుడు తనకు చెబుతాడని, తాను అక్కడి వరకే ఉంటానని చెప్పారు. కథ ఏమిటి? దర్శకుడు ఎవరు? వంటి విషయాలను అడగనని తెలిపారు.తన సోదరుడు ఏదైనా పొరపాటు జరిగితే వాటి నుండి పాఠాలు నేర్చుకోవాలని తాను కోరుకుంటానని అన్నారు. నటుడిగా ప్రయాణం ఎంత కష్టమో తనకు తెలుసునని విజయ్ దేవరకొండ అన్నారు. "ఇతర విషయాలు ఏవీ పట్టించుకోకుండా నీపై నీకు నమ్మకం ఉంటేనే చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టు" అని తాను ముందే చెప్పానని అన్నారు.మొదట్లో కొంత కష్టమైనప్పటికీ క్రమంగా తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నాడని అన్నారు. తనదైన శైలి కథలను ఎంపిక చేసుకుంటూ ముందుకు వెళుతున్నాడని తెలిపారు. భవిష్యత్తులో తన కుమారుడి విషయంలోనూ ఇలాగే ఉంటానని స్పష్టం చేశారు.







# యాక్షన్ ప్యాక్‌డ్ 'వార్ 2' ట్రైలర్!

యంగ్ టైగర్ ఎన్టీఆర్, బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'వార్ 2'. ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ యశ్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్యచోప్రా నిర్మిస్తున్నారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. ఆగస్టు 14న ఈ సినిమా వరల్డ్‌వైడ్‌గా విడుదల కానుంది.

ఈ సందర్భంగా మేకర్స్ మూవీ ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు. ఈ ట్రైలర్ ఫుల్ యాక్షన్ ప్యాక్‌డ్‌గా ఉంది. ట్రైలర్‌లో హీరోలిద్దరీ అద్భుత డైలాగ్స్‌తో పాటు యాక్షన్ హైలైట్‌గా నిలిచింది. "ఎవరూ చేయలేని పనిని నేను చేసి చూపిస్తాను.. ఎవరూ పోరాడలేని యుద్ధాన్ని నేను పోరాడుతాను" అంటూ ఎన్టీఆర్ చెప్పిన డైలాగ్ బాగుంది.

యశ్‌రాజ్ ఫిలిమ్స్ స్పై యూనివర్స్‌లో రాబోతున్న ఈ చిత్రంలో.. హృతిక్ రోషన్ కబీర్‌గా తిరిగి రాగా, తారక్ ప్రతినాయకుడి పాత్రలో బాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. కియారా అద్వానీ కూడా కీలక పాత్రలో నటిస్తున్నారు

## 'హరిహర వీరమల్లు'లో ఆ సీన్స్ కట్.. తగ్గిన సినిమా నిడివి



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎంతోకాలంగా ఆత్రుతగా ఎదురుచూసిన సినిమా 'హరిహర వీరమల్లు' నిన్న విడుదలైన విషయం తెలిసిందే. ఈ సినిమాకి సంబంధించి చిత్ర బృందం హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రేక్షకులకు పవన్ కృతజ్ఞతలు తెలియజేశారు. అయితే, మూవీలోని కొన్ని సీన్లపై ప్రేక్షకులు పెదవి విరిచారు. ముఖ్యంగా ద్వితీయార్థంలో వచ్చే హార్స్ రైడింగ్ సీన్లు, వీఎఫ్ఎక్స్ వర్క్ అంతగా నప్పలేదని అసంతృప్తి వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో మేకర్స్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కొన్ని సన్నివేశాలను తొలగించి నిడివిని తగ్గించారు. సెకండాఫ్‌లో ఉన్న హార్స్ రైడింగ్, తోడేలు తదితర సీన్లను పూర్తిగా తొలగించారని తెలుస్తోంది. ముఖ్యంగా కోహినూర్ వజ్రం కోసం వెళ్లే జర్నీకి సంబంధించిన సన్నివేశాలను కట్ చేసినట్టు సమాచారం. మొత్తం మీద సినిమాకు 2 గంటల 42 నిమిషాల నిడివి ఉండగా, ఇప్పుడు దాన్ని 2 గంటల 22 నిమిషాలకు ట్రిమ్ చేశారని తెలుస్తోంది. ఈ మార్పులతో గురువారం రాత్రి నుంచే అన్ని థియేటర్లలో షోలు నడిచాయని సమాచారం. ఇక, మూవీకి వస్తున్న రెస్పాన్స్ నేపథ్యంలో సక్సెస్ మీట్ ఏర్పాటు చేయగా, ఈ ఈవెంట్‌లో పవన్ మాట్లాడుతూ ఫ్యాన్స్‌ను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియా ట్రోల్స్, నెగటివ్ కామెంట్స్‌ను పట్టించుకోవద్దని తెలిపారు. విమర్శలు వస్తే, మన స్థాయిని గుర్తు చేస్తున్నట్టే అని ఆయన అభిప్రాయపడ్డారు. అవసరమైతే విమర్శలను తిప్పికొట్టాలని అభిమానులకు పవన్ పిలుపునిచ్చారు.

# ఎంత హైటున్నా హీరోఅయినాఒకే!



లవ్ టుడే%-%తో టాలీవుడ్ కి పరిచయమైన యంగ్ బ్యూటీ ఇవానా గురించి చెప్పాల్సిన పనిలేదు. తొలి సినిమాతోనే అమ్మడు యువత అటెన్షన్ డ్రా చేసింది. యూత్ ఫుల్ లవ్ స్టోరీ తో కుర్ర కారులో క్రేజీ బ్యూటీగా మారిపోయింది. వైవిధ్యమైన హావభావాలతో ప్రేక్షకులకు దగ్గరైంది. ఇటీవలే %-%సింగిల్%-% తో తెలుగులోనూ లాంచ్ అయింది. ఈ సినిమా కూడా మంచి విజయం సాధించింది. కేతిక పాత్ర కంటే ఇవానా పాత్రకే మంచి రెస్పాన్స్ వచ్చింది. అలాగే త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో ఓ ఛాన్స్ అందు కుందనే ప్రచారం జరుగుతోంది. సక్సెస్ పరంగా ఇవానా ట్రాక్ బాగుంది. కోలీవుడ్ తో పాటు టాలీవుడ్ లోనూ పాజిటివ్ గానే కనిపి స్తుంది. యూత్ లోనూ క్రేజీ బ్యూటీగా వైరల్ అవుతోంది. %-%సింగిల్%-% తర్వాత తెలుగులో ఫాలోయింగ్ రెట్టింపు అయింది. ఇక ఇవానా వయసు విషయానికి వస్తే అమ్మడికి 25 ఏళ్లు. అంటే స్టార్ హీరోలందరితో నటించే వయసే. 20 ఏళ్ల నటే 50-40 ఏళ్ల వయసున్న హీరోలతో రొమాన్స్ చేస్తున్నారు. కాబట్టి ఇవానికి వయసు అడ్డండి కాదు. మరి హైట్ సంగతేంటి? అంటే అమ్మడు ఎత్తు ఐదు అడుగులే. అయినా సరే నటిగా తానెంత ఎంత పెద్ద స్టార్ అయినా....ఎంత హైట్ ఉన్నా సరే మ్యానేజ్ చేస్తానంటూ నమ్మకాన్ని వ్యక్తం చేసింది. నటికి హైట్ అన్నది పెద్ద సమస్య కాదని ధీమా వ్యక్తం చేసింది. నిజమే నిజం గా హైట్ సమస్య అయితే రష్మికా మందన్నా నేషనల్ క్రష్ అయ్యేదా? నేడు రష్మిక పాన్ ఇండియా క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. రష్మిక ఇవానా కంటే కాస్త పొడవు. 5.3 రష్మిక హైట్. కానీ కెమెరా యాంగిల్ లో రష్మిక కంటే ఇవానా ఎత్తుగా కనిపిస్తుంది. శరీరంలో కొన్ని రకాల మార్పులే ఇలాంటి వ్యత్యాసానికి దారి తీస్తుంటాయి? అన్నది తెలిసిందే. ప్రస్తుతం ఇవానా టాలీవుడ్ నే టార్గెట్ చేసి పనిచేస్తున్నట్లు తెలిపింది. ఇక్కడ అవకాశాలు వస్తే ఇక్కడే బిజీ అవ్వాలని కోరుకుంటుంది. నటిగా ఇవానాను ఎంచాల్సిన పనిలేదు. మంచి పెర్ఫార్మర్. యువ నాయికలకు బాగా సెట్ అవుతుంది. కెరీర్ ఇప్పుడే మొదలైంది కాబట్టి నిర్మాతలకు అందుబాటులో ఉంటుంది. మరి ఇవానా ప్రతిభను ఎంత మంది గుర్తిస్తారో చూడాలి.

# కథకు మరింత మెరుగులు



సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లోని సినిమాలోని కొంత భాగం చిత్రీకరణ ఈ ఏడాది మార్చిలోనే పూర్తయింది. ఒడిశాలోని కొరాపుట్ జిల్లా సిమిలిగూడ సమీపంలోని మాలి, పుట్‌సీల్, బాల్డ ప్రాంతాల్లో షూటింగ్ చేశారు. ఈ షెడ్యూల్ లో పలు కీలక సన్నివేశాలు చిత్రీకరించారు. ఆ తర్వాత కెన్యా లో మరో షెడ్యూల్ కోసం ప్లాన్ చేశారు. అది ఈ నెలలో ఇప్పటికే ప్రారంభమైపోయి ఉండాలి. కానీ, అక్కడి పరిస్థితుల వల్ల ఈ షెడ్యూలు రద్దయింది. దీంతో షూటింగ్‌కు బ్రేక్ పడింది. కెన్యాకు ప్రత్యమ్నాయంగా సౌతాఫ్రికాను ఎంచుకున్నట్లు తెలిసింది. కానీ, ఇంకా షూటింగ్ ప్రారంభం కాలేదు. ఈ గ్యాప్‌లో రాజమౌళి సినిమా కథను ఇంకా చెక్కుతున్నారని తెలిసింది. ఈ సినిమా 2027లో థియేటర్లలోకి వస్తుందని అంటున్నారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656